నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం ఫిబ్రవరి 05, 2024 www.navatelangana.com



## రుచికరమైన ఆహారం అందించాలి

- మల్లయ్య హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

భోజన ప్రియులకు రుచికరమైన ఆహారం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు.సాగర్‌రోడ్‌లోని హనుమాన్‌పేట వద్ద మల్లయ్య హోటల్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.మిర్యాలగూడ పట్టణంలో ఫుడ్ కోర్టులు పెరుగుతున్నాయని భోజనప్రియులకు రుచికరమైన భోజనం అందించి మన్ననలు పొందాలన్నారు. పట్టణ పరిసర ప్రాంతాలలో మల్లయ్య అంటే చాలా వరకు తెలుసన్నారు.ఆయన అనేక శుభకార్యాలలో వంటలు చేసి ప్రజలకు నుంచి గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు.ఆయన సారథ్యంలో హోటల్ పెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు, నూకల వేణుగోపాల్‌రెడ్డి ,కౌన్సిలర్ దేసిడి శేఖర్‌రెడ్డి, ఎండి జాని, మహేష్, నరేష్, జూకంటి సత్యం, వాస హరికృష్ణ, శివకృష్ణ, ప్రదీప్, సంతు, బల్గూరి శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



**నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి**

క్రీడలతో మానసికోల్లాసంతో పాటు, శారీరక ధృఢత్వం పెంపొందించుకోవచ్చని నల్గొండకు చెందిన సూర్యహాస్పిటల్ వైద్యుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాలాజీనగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న జిల్లా స్థాయిక్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పోటీలలో గెలుపోటములను సమానంగా తీసుకుని స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించుకుని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.ఈ పోటీలలో జిల్లా నుంచి 32 జట్లు ప్రాతినిధ్యం వహించనున్నాయి. పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ బహుమతుల విజేతలకు సూర్య హాస్పిటల్ వైద్యుడు రూ.80వేలు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకులు శంకర్, కృష్ణ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు లోకోస్‌లో నిక్షిప్తం

- జిల్లాలో 29053 సంఘాలు.. 293714 సభ్యులు
- ఇప్పటికే పూర్తయిన శిక్షణ
- కొనసాగుతున్న నమోదు ప్రక్రియ

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

స్వయం సహాయ సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తుండగా.. సంఘాలను మరింత పటిష్టం చేసేందుకు సేర్ప్ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ఒకే యాప్ లో మహిళా సభ్యురాలి వారిగా వివరాలు నమోదు చేసే ప్రక్రియ ప్రారంభించింది. ఇందుకు గాను జిల్లాల వారిగా ఇప్పటికే శిక్షణ పూర్తి చేయగా మండలాల వారిగా శిక్షణ ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకు దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ (ఎన్ ఆర్ ఎల్ ఎం) ఆధ్వర్యంలో 'లోకోస్' అనే కొత్త యాప్ ను తీసుకువచ్చారు. ఇదివరకు ఒక్కో పథకం ఒక్కో యాప్ లో నమోదు చేస్తూ ఉండేవారు. దీనివల్ల పథకం వారిగా వివరాలను నమోదు చేయడమే కాకుండా చూసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం అలా కాకుండా జిల్లా, మండల, గ్రామ సంఘాలు, సభ్యుల వారీగా ప్రత్యేకంగా తయారు చేసిన యాప్ లో ఒక్కొక్కరి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లాలో 32 మండల మహిళా సమైక్యలు,1142 గ్రామ సమైక్యలు, 29053 స్వయం సహాయక సంఘాలు ఉండగా అందులో 293714 స్వయం సహాయక సభ్యులు కొనసాగుతున్నారు. ఆయా సభ్యుల వారీగా యాప్ లో నమోదు చేసేందుకు శిక్షణ కార్యక్రమాలు ఇప్పటికే పూర్తికాగా నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.



**ఆర్థికంగా, సాంకేతికంగా మరింత బలోపేతం**

ఒకప్పుడు సూక్ష్మ రుణాలు తీసుకొని అధిక వడ్డీతో తిరిగి చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుని వీధిన పడ్డ కుటుంబాలు, మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా, సాంకేతికంగా ఎంతగానో బలోపేతం అయ్యాయి. దీంతో బ్యాంకులు శ్రీనిధి ద్వారా రుణాలు అందించేందుకు ముందుకు వచ్చాయి. తీసుకున్నా రుణాలను సద్వినియోగం చేసుకుని సకాలంలో చెల్లించడంతో గ్రామాల్లో రూ.కోటి మేర ఆర్థికలావాదేవీలు కొనసాగుతున్నాయి. సంఘాలు, సభ్యులు జీవనోపాధికి రాకమందు, తరువాత వారి కుటుంబ ఆర్థిక స్థితి, వివరాలు, సామాజికంగా అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, వ్యాపారం ఎలా చేస్తున్నారు? గ్రామంలోని సంఘాల సభ్యుల వారిగా ఆన్లైన్లో నమోదు చేయనున్నారు. సంఘ సభ్యురాలు సంఘంలో చేరకమందు చేసిన పని, ప్రస్తుతం చేస్తున్న పని వివరాలు తెలుసుకొనున్నారు. ఆయా వివరాలతో ప్రత్యేకంగా యాప్ లో నమోదు చేయనున్నారు. వీటన్నింటిని ఆధారంగా సంఘలను మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన చర్యల పై వివరాలు అడిగి తెలుసుకుని యాప్ లో నమోదు చేయనున్నారు.

**ప్రత్యేక శ్రద్ధ పెట్టడానికి అవకాశం -బెనర్జీ (డిపిఎం. డిఆర్డిఏ)**

సంఘాలు ఏ విధంగా రుణం తీసుకుంటున్నాయి. సభ్యులు రుణాలను ఎలా కడుతున్నారు. అనేది లోకోస్ ద్వారా తెలుస్తుంది. ప్రభుత్వం బ్యాంకర్ల నుండి సమాచారం తీసుకోవాల్సిన అవసరం ఉండదు. నేరుగా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. బ్యాంకులు కూడా రెగ్యులర్ గా రుణాలను చెల్లించే వారికి లోన్ సబ్సిడీని వారి ఖాతాలోనే నేరుగా జమ చేసే వీలుంది. మారుమూల ప్రాంతాలలో సంఘాల నిర్వహణ, రుణాలు పొందుతున్న తీరు తెలుస్తుంది. సంఘాలను మరింత బలో పేతం చేసేందుకు ప్రభుత్వం వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది. జిల్లాలో సభ్యుల వివరాల నమోదు కొనసాగుతూ ఉంది.



## వికలాంగులకు పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలి

- ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలి
- 21రకాల వైకాల్యలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం. అడివయ్య

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ లను 6 వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం. అడివయ్య డిమాండ్ చేశారు.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఆఫన్ అలీ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని పోస్టల్ భావనంలో జరిగింది. అనంతరం 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణం సౌకర్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులను ప్రకటించాలని, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్న సౌకర్యాలు వికలాంగులకు ఎందుకు కలిపించడం లేదని ప్రశ్నించారు.2016 RPWD చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖల అధికారులు, వికలాంగుల సంఘాలతో కో ఆర్డినేషన్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి జిల్లా గౌరవ అధ్యక్షులు పి. నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణం వైదేహి టౌన్‌షిప్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలుపొందిందని,ఇప్పుడు ఆ హామీలు అమలు చేయలేక ఇబ్బందులు పడుతుందని ఆరోపించారు.ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యకర్తలు అధైర్య పడకుండా కష్టపడి పని చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలపై ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. రేపు పట్టణంలోని టీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించు మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జునాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధానకార్యదర్శి ఎండి షోయబ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ మఖ్దూం పాషా, యువనేత నల్లమోతు సిద్దార్థ, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, సీనియర్ నాయకులు మదార్‌బాబా, ఖాజామొయినుద్దీన్ పాల్గొన్నారు.



## రైస్ మిల్ లారీ డ్రైవర్స్ క్లీనర్స్ సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో మిర్యాలగూడ రైస్‌మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్స్, క్లీనర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమపథకాలు వర్తింపజేయాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, యూనియన్ అధ్యక్షులు కోమళ్ల నర్సింహ, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాబురావు, చిట్టిమల్ల సైదులు, సహాయ కార్యదర్శులు ఎస్‌కె.లతీఫ్, జమ్ముల హనుమంతరావు కోశాధికారి రేమల్ల సత్యనారాయణ చింతలచెరువు వెంకటేష్, కుంచం రాజు, వెంకటేష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో ప్రబలుతున్న విష జ్వరాలను నివారించాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

డంపింగ్ యార్డు నుండి వెలువడే ప్రమాదకర వాయువులను ఆపి గూడూరు గ్రామంలో ప్రబలుతున్న విష జ్వరాలను నివారించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో కొన్ని రోజుల నుంచి జ్వరలతోటి ఊరు మొత్తం ఇబ్బందిపడుతుందన్నారు.వాటికి గల కారణాలను విశ్లేషించి అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.గూడూరు గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ నుంచి వెలవడుతున్న వాయువుల వలన గూడూరు గ్రామం మొత్తం ప్రతి ఇంట్లో జ్వరంతో బాధపడుతున్నారని చెప్పారు. కృష్ణాపురంలోనూ ఇదే సమస్య ఉందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పిల్లుట్ల సైదులు, మాజీ ఎంపిటిసి కృష్ణ, మండల నాయకులు శ్రీనివాస్, శాఖ కార్యదర్శి గోపి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో రవీందర్



**నవతెలంగాణ-నకిరేకల్**

1993-94 విద్యా సంవత్సరానికి మిర్యాలగూడ కేఎన్‌ఎమ్ డిగ్రీకళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హైదరాబాదులో జరిగింది. ఈ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు హాజరై తమనాటి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దైద రవీందర్ పాల్గొన్నారు.

# ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

**నవతెలంగాణ-నల్గొండటౌన్**



సమగ్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు పెంచి అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నలగొండ ప్రాజెక్టు సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాలలో ఐసిడిఎస్ కు క్రమంగా 60 శాతం బడ్జెట్ తగ్గించిందని దీనివలన ఐసిడిఎస్ బలహీన పడిందని అన్నారు. ఈ కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పర్మినెంట్ కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లింపు తదితర ఏ ఒక్క సమస్య కేంద్ర ప్రభుత్వం పరిష్కరించలేదని ఆరోపించారు. అంగన్వాడీ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు రావడం లేదన, టీఏడీఏలు మొత్తమే చెల్లించట్లేదని ,ఐదు- ఆరు నెలలు కట్టెల బిల్లులు, కూరగాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు ఇంటి అద్దెలు పెండింగ్లో ఉంటున్నాయని అన్నారు. అంగన్వాడీ భవనాలు కొత్తగా నిర్మించట్లేదని, ఉన్నవాటికి మౌలిక సదుపాయాలు కల్పించట్లేదని ఆరోపించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో నాలుగు సెంటర్లు ఒకచోట కలిపి మోడల్ స్కూల్ నడిపిస్తామని చేస్తున్న ప్రతిపాదనల వలన అంగన్వాడీలకు ఎలాంటి నష్టం జరిగినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి, ప్రమీల, సరిత, సముద్రమ్మ, మణిరూప,సుజాత, జ్యోతి, అనిత, రేణుక, నాగమణి పాల్గొన్నారు.

**నూతన కమిటీ...**

నల్లగొండ ప్రాజెక్టు నూతన కమిటీని 21మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పి సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్గా కే సునంద, ఉపాధ్యక్షులు గా పాదూరి లక్ష్మి, డి స్వప్న, షబానా, సుజాత,ప్రధాన కార్యదర్శిగా సముద్రమ్మ సహాయ కార్యదర్శులుగా మణిరూప ,ప్రకృతాంబ, నాగమణి, జ్యోతి, కోశాధికారిగా ప్రమీల, సోషల్ మీడియా కన్వీనర్గా సరిత, కో కన్వీనర్గా రేణుక, కార్యవర్గ సభ్యులుగా నాగమణి, శారద, ఝాన్సీ, భారతి , జ్యోతి, సరిత ,అనిత తదితరులు ఉన్నారు.

## నీటిని విడుదల చేయడం హర్షణీయం

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

తాగునీటి అవసరాలపై నీటిని విడుదల చేయడం హర్షనీయమని టీపీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఏడాదికాలంగా వర్షాలు లేక బోరు బావుల్లో భూగర్భ నీటి జలాలు అడుగంటుకుపోయన్నారు. చెరువులు మొత్తం ఎండిపోయి తాగు నీటికి ఇబ్బంది రాకుండా, సాగర్ నీటని విడుదల చేయించడం హర్షనీయమన్నారు. నీటి విడుదల కోసం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రభుత్వపై ఒత్తిడి తీసుకొచ్చారని, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో సీఎం రేవంత్‌రెడ్డి నీటి విడుదల కోసం అనుమతి ఇచ్చారని తెలిపారు. నీటిని విడుదల చేసి తాగునీటి సమస్య లేకుండా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు పైడిమర్రి నర్సింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పులసైదులు, ఓబీసీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎస్‌కె.ఇమ్రాన్, కాంగ్రెస్ మండల నాయకులు విష్ణు,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**నవతెలంగాణ-చండూరు**



ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు.ఆదివారం చండూరు మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం నాంపల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జెర్రిపోతుల ధనంజయ గౌడ్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా నాంపల్లి శంకర్, చండూరు మండల ప్రధాన కార్యదర్శిగా ముంత వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిలుగా వెంకటాచారి, బేరే బిక్షమయ్య, మండల ఉపాధ్యక్షులుగా నాగిళ్ల లక్ష్మయ్య కొండల్ కోశాధికారిగా పుష్ప ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా దాసరి కృష్ణయ్య, గడ్డం బిక్షం, ధనమ్మ లక్ష్మమ్మ కాశమల్లభాస్కర్, రమేష్, సొప్పరి రాజు, దామెర నరసింహ, మహేందర్, ఎస్, సుజాత, కలమ్మ, ఇర్గి లింగయ్య గెలగోని ఇస్తారి, కంది కంటి నగేష్, వర్గాల సైదులు, పెంటమ్మలక్ష్మమ్మ, లింగయ్య,బుర్ర సత్తిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16న తమ సమస్యల సాధనకై జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిబిటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో హమాలి కూలీలకు సమ్మె అజెండాను వివరిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అప్పనగోని యాదయ్య,మేడ ప్రకాష్,పానకత్తుల వెంకటయ్య,మానుపాటి యాదయ్య, ఒట్టుకోటి నరసింహ ఏర్పుల సావిత్ర,గుణగోని సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ అటెండర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

**నవతెలంగాణ-నల్గొండటౌన్**

ఇందిరా క్రాంతి పథకంలో భాగంగా ఏర్పడిన వెలుగు మండల కార్యాలయాలలో గత 20 ఏండ్లుగా పనిచేస్తున్న అటెండర్స్ లేదా స్వీపర్స్ కి కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వెలుగు ఆఫీస్ లో పనిచేస్తున్న స్వీపర్స్ లేదా అటెండర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఐకెపి వెలుగు ఆఫీసులకు ప్రారంభించబడినప్పుడు మండల మహిళా సమైక్య ద్వారా తీర్మానం చేసుకొని వారిని నియమించారని అప్పటినుండి ఇప్పటివరకు తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీరు వెలుగు ఆఫీసులలో వివిధ రకాల పనులు చేస్తున్నారని నల్గొండ జిల్లాలో అన్ని మండలాల్లో ఒకే రకంగా వేతనాలు లేవని ఒక మండలంలో 6వేలు మరో మండలంలో 1500 మాత్రమే ఇస్తున్నారని చాలీచాలని వేతనాలతో వీరు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీరికి కనీస వేతనాలు గుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమాకల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం జిల్లా నూతన కమిటీని 19 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా సిహెచ్.లక్ష్మీనారాయణ, అధ్యక్షులుగా పి.నారాయణ, ప్రధాన కార్యదర్శిగా కె.యాదగిరి ఉపాధ్యక్షులుగా వి.సైదులు, సైదమ్మ, సహాయ కార్యదర్శులుగా ఇ లింగమ్మ బి నాగలక్ష్మి, కోశాధికారిగా ఎం సుదర్శన్ కమిటీ సభ్యులుగా కమలమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**నవతెలంగాణ- చిట్యాల టౌన్**

మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ 10వ వార్డు పార్టీ నాయకులు మేడి రాములు మృతిచెందాడు. మృతదేహానికి ఆ పార్టీ నాయకులు అంతటి పారిజాత నర్సింహ పూలమాల వేసి నివాళులర్పించారు., కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి చిరగొని శ్రీశైలం, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, మంకాల లింగయ్యకాటం సత్తయ్య, గోలి మహేష్, దేశబోయిన మల్లేష్, శంకర్ రెడ్డి,మేడి. రాములు, చెరుకు నాగరాజు, చెరుకు నరేష్, వీరమల్ల మల్లేష్,మంకాల లింగస్వామి, మేడి రాజు,చిరగొని శ్రీను, దొండ యాదయ్య, గుర్రం జంగయ్య, ప్రదీప్,పల్లె యాదగిరి,బైకాని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 10, 11న రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



ఈనెల 10, 11 తేదీల్లో నల్గొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి కోరారు.ఆదివారం స్థానికంగా ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లో విద్యార్థినీలపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాలలో విద్యార్థులు మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు యూనివర్సిటీల సబ్ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మంది ఈ కన్వెన్షన్ కు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడవత్ రవినాయక్ వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కావ్య, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ కుర్ర సైదా నాయక్ సంపత్ న్యూమన్ మణి ప్రసన్న నాగపుష్ప సాయి, బాలకృష్ణ, సౌజన్య కల్పన రాధిక అంజలి స్వాతి కావ్య మాధవి దేవి , రేణుకా తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరిజ్ఞానాన్ని పెంచే డైరీ ప్రచురించడం అభినందనీయం

- ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



చట్టంలోని అనేక విషయాలు తెలిసే విధంగా, దళితులకు సంబంధించి చట్టాలు, జీఓ గురించి జ్ఞానం పెరిగే విధంగా డైరీ తీసుకువచ్చిన కేవీపీఎస్‌కు అభినందనలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయన డైరీని ఆవిష్కరించారు.అనంతరం కేవిపీస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు మాట్లాడుతు దళితులకు రెండెకరాల స్మశాన వాటిక కోసం పోరాటం చేసి జీవో నెంబర్ 1235 జీవో సాధించిన ఘనతని ఆయనకు గుర్తు చేశారు. దళితుల సమస్యల పట్ల అనేక పోరాటాలు చేసి వాటి విజయ దిశగా పనిచేసిన సంఘం కెవిపిఎస్ అని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య కొడిరెక్క రాధిక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టీ.అర్జున్ ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల శ్రీనివాస్ కేవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దైదా దేవయ్య , బోలెంపల్లి రవి, బొంగారాల ఎల్లయ్య బొంగారాల మట్టయ్య, దున్న అచ్చులు సీనియర్ పాత్రికేయులు ఖాజా హమీదుద్దీన్, కె.నాగాచారి, మంద సైదులు, రంగా శ్రీనివాస్, కవి రావిరాల అంజయ్య పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంతో ఒరిగేదేమీ లేదు

**నవతెలంగాణ- చింతపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఒరిగేదేమీ లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబోడ సునీల్ అన్నారు.ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గెలిచిన వారం రోజుల లోపే రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, రైతుబంధు ఇస్తానని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసినారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో లో ఏది సక్రమంగా లేదని వారు అన్నారు. ఇది ఇలా కొనసాగితే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని వారు అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ని ఎన్నుకున్నారు. మండల కమిటీ నూతన అధ్యక్షునిగా సందే యేసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా కురుమేటి వెంకటరమణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ యొక్క సమావేశానికి నూతనంగా వచ్చిన జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ను బోడ సునీల్ ను మరియు ఇంజమూరి కృష్ణ మాదిగను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ,యాదయ్య, అలంపల్లి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**నవతెలంగాణ-కేతపల్లి**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ డిమాండ్ చేశారు. ఆదివారంమండల కేంద్రంలో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది వివక్ష చూపుతుందని, కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ పిలుపులో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మికకర్షక వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మత విధ్వంసాలు సృష్టిస్తూ కార్మికుల్లో వైషమ్యాలు సృష్టిస్తుంది, ఇట్టి చర్యలను సమాజం ముక్త కంఠంతో వ్యతి రేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశీర్వాదం, కోటయ్య ,కార్యదర్శి సైదులు వెంకటచారి భద్రయ్య, జానయ్య, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ఇన్‌చార్జిగా కందుకూరి లక్ష్మయ్య



**నవతెలంగాణ-తిరుమలగిరి**

కాంగ్రెస్ నుండి తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ ఇన్చార్జిగా తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన పార్టీ నాయకులు కందుకూరిలక్ష్మయ్యను ఎమ్మెల్యే మందుల సామేలు నియమించి బాధ్యతలు అప్పజెప్పారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య ఆదివారం మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలు సంబంధించిన ప్రతి కార్యక్రమం తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రెస్‌మిత్రులకు అందజేస్తామన్నారు.ఎమ్మెల్యే తన మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని చెప్పారు.

## 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను, వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు ఐక్యంగా కార్మికుల పారిశ్రామిక సమ్మె ,గ్రామీణ భారత్‌బంద్‌ను నిర్వహిస్తున్నట్టు, దీనిలో పెద్దఎత్తున రైతులు, కార్మికులు పాల్గొనాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం ఉపేందర్ పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని బొప్పారం గ్రామంలో పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవనఇతర నిర్మాణకార్మికసంఘం నాయకులు ఇందురు అబ్బయ్య,నల్లగట్టు ప్రవీణ్,జతంగి వెంకన్న,గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**మోతె :** ఈనెల 16 నిర్వహించు దేశవ్యాప్త కార్మికుల గ్రామీణ భారత్ సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు కార్మికులను కోరారు.మండలపరిధిలోని రావిపహాడ్ గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, అబ్బసాలి సోనయ్య, లింగయ్య పాల్గొన్నారు.

# వర్ధెల్లి రాములు సీపీఐ(ఎం)కు చేసిన కృషి మరువలేనిది

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**నవతెలంగాణ-తుంగతుర్తి**



పోరాటాల పురిటి గడ్డ మహనీయులకు జన్మనిచ్చిన కరివిరాల కొత్తగూడెం ముద్దుబిడ్డ వర్ధెల్లి రాములు సీపీఐ(ఎం)కు చేసిన సేవలు మరువలేనివని ఆ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి అన్నారు.ఆదివారం మండలపరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సీనియర్ నాయకులు వర్ధెల్లి రాములు సంతాపసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాడు ఈ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో కొత్తగూడెం గ్రామం నిర్వహించిన పాత్రమరవలేనిదన్నారు.గ్రామంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం,మారోజు వీరన్న,భీమ్‌రెడ్డి కుశలవరెడ్డి,వర్ధెల్లి బుచ్చిరాములు లాంటి మహానాయకులకు కొత్తగూడెం జన్మనిచ్చిందన్నారు.నేటికీ ఆ పోరాటగుర్తులు చరిత్ర ఏ చెట్టును, పుట్టను అడిగినా అమరవీరుల పోరాటాలు, త్యాగాలు గుర్తుకొస్తాయన్నారు.కొత్తగూడెం గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఎన్నో ఇబ్బందులు వచ్చినా కడవరకు ఎర్రజెండాను భుజాన వేసుకొని గ్రామంలో రైతు,కూలీలహక్కుల కోసం అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు.శత్రువులకు లొంగకుండా దాడులు చేసినా భయపడలేదన్నారు.అంతకుముందు రాములుచిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ మండల కార్యదర్శిబుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు,కోటగోపి,జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి,పులుసు సత్యం, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,ఎల్గూరి గోవింద్,సీనియర్ న్యాయవాది మల్లు కపోతంరెడ్డి,నల్లకుంట్ల అయోధ్య,మాజీ జెడ్పీటీసీలు మూరగుండ్ల లక్ష్మయ్య, తాటి విజయమ్మ,మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, వైస్ఎంపీపీ మట్టిపల్లి శ్రీశైలం,కన్నె వీరయ్య,డేగల జనార్దన్, అబ్బగాని భిక్షం,మడ్డి అంజిబాబు,కిషన్‌రావు, ముత్తయ్య,పళ్ళ సుదర్శన్,విష్ణుమూర్తి, బండమీద ఎల్లయ్య,గుడిపాటి మల్లయ్య,సోమయ్య,దేవరకొండ యాదగిరి,వర్ధెల్లి రాములు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేఆర్ఎంబీకి కృష్ణాజలాలు అప్పగించడం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనం

- **మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**

**నవతెలంగాణ-కోదాడరూరల్**



కృష్ణాజలాల పంపిణీని కేఆర్ఎంబీకి అప్పగించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనమని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు.ఆదివారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో మాజీ శాసన సభ్యులు, బొల్లం మల్లయ్యయాదవ్ అధ్యక్షతన బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలపై కేంద్రం పెత్తనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు సాగు, తాగునీరు కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల కృష్ణాజలాల ట్రిబ్యునల్ వివాదం ప్రధానిమోడీ తీర్చడానికి 9 ఏండ్లకు పైగా పట్టిందన్నారు.నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కృష్ణాజలాల విషయంలో ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాలు తీర్చుకుంటాయని కేంద్రం తల దూర్చవద్దని మాట్లాడి పోరాడారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువుతో కొట్టుమిట్టాడుతుంటే ఒక్క తడి నీరు కోసం కేసీఆర్ కోదాడ నుండి నాగార్జునసాగర్ వరకు పాదయాత్ర చేశారన్నారు.దీంతో తలొగ్గిన ప్రభుత్వం నీటిని విడుదల చేసిందన్నారు.తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ పోరాడుతారన్నారు.పదేండ్లలో సాగు,తాగునీటితో పాటు నాణ్యమైన విద్యుత్ అందించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో నేడు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని తెలిపారు.మాజీసీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కాంగ్రెస్ పనితీరు బయటపడిందని విమర్శించారు. అనంతరం మునగాల మండలానికి చెందిన సర్పంచులను సన్మానించారు.ఈ సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సొసైటీ చైర్మెన్లు, గ్రామ శాఖ అధ్యక్ష ,కార్యదర్శులు, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నైతిక విలువలకు పునాదులు కథల పుస్తకాలే



**నవతెలంగాణ-కోదాడరూరల్**

నైతిక విలువలకు పునాదులు కథల పుస్తకాలే అని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యాపకులు సాహితీవేత్త మంత్రి ప్రగడ భరతారావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కోదాడ క్రికెట్ అసోసియేషన్, కోదాడ రచయితల సంఘం ఆధ్వర్యంలో మేళ్లచెర్వు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ముక్కామ ల జానకిరామ్ రచించిన హాఫ్ లైన్ అనే కథల పుస్తకాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు.పాశ్చాత్య సంస్కృతీలో పుస్తక పఠనం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కథల పుస్తకాలతో పిల్లల్లో నైతిక విలువలతో పాటు సమాజం పై అవగాహన వ్యక్తిత్వ వికాసాలు పెంపొందుతాయన్నారు.రచయిత జానకిరామ్ ఆఫ్ లైన్ అనే పేరుతో రాసిన కథల పుస్తకంలో కథలు ఎంతో అర్థవంతంగా ఉన్నాయని,నేటి పరిస్థితుల్లో సైబర్ నేరాలకు,సెల్ ఫోన్ విపరీతంగా వాడి పెడ త్రోవ పట్టే పిల్లలకు కనువిప్పులు కలిగే విధంగా ఉన్నాయని అభినందించారు. బాల సాహిత్య అభివృద్ధికి జానకిరామ్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు ఈ సందర్భంగా జానకిరామ్ తాను రచించిన పుస్తకాన్ని తల్లిదండ్రులకు అంకితం చేసి పాదాభివందనాలు చేసి సబికుల ముందు తల్లిదండ్రుల ఆశీస్సులు పొందారు. కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత జార్జి, నవతెలంగాణ ఫీచర్స్ ఎడిటర్ ఆనందాచారి, కోదాడ రచయితల సంఘం కార్యదర్శి ఎస్ఎస్ రావు, జిల్లా విద్యా విభాగం ఏఎంఓ దేవరశెట్టి జనార్దన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డి, డాక్టర్ సురేష్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సైదులు, మేళ్లచెర్వు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారపురెడ్డి, చందమామ కథల పుస్తకాల రచయిత బూర్ల నాగేశ్వరరావు, జానకిరామ్ తల్లిదండ్రులు అడివయ్య లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీల మండల కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-మునగాల**

ఆర్ఎంపీలమండల అధ్యక్షులుగా పులి రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం మండలకేంద్రంలో నిధి మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణలో తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.మండల ప్రధాన కార్యదర్శిగా మురళీకృష్ణ, కోశాధికారి భిక్షం, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సైదిరెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బ్రహ్మం, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, లింగయ్య, నాగరాజు, మాజీ అధ్యక్షులు వెంకటప్పచారి,కోదాడ నియోజకవర్గం నాయకులు తన్నీరు సత్యనారాయణ,న డిగూడెం మండలం అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా నాయకులు నాగరాజు, లింగయ్య, చంద్రమౌళి, శంకర్, శ్రీను, జానీ పాషా,అంజి, కత్తి వెంకన్న, రాజు, పాల్గొన్నారు.

## 7న బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

**నవతెలంగాణ-నాగారం**

ఈనెల 7న తుంగతుర్తి మండలకేంద్రంలో జరిగే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం,బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రూ.రెండు లక్షల రైతు రుణమాఫీని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, పార్టీ ప్రధాన కార్యదర్శి కేశగానీ అంజయ్య, యారాల రామ్‌రెడ్డి, పొదిలి రమేష్, కూరం వెంకన్న, మంచినీళ్ల మహేందర్, అశోక్, నాగులమీరా, సుధాకర్,వేణుగోపాల్‌రెడ్డి,ప్రేమయ్య, అంజయ్య, వెంకన్న, యాదగిరి, వీరన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ము ఎల్లమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**నవతెలంగాణ-అర్వపల్లి**



తెలంగాణ సాయుధపోరాట యోధురాలు కొమ్ము ఎల్లమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలపరిధిలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కొమ్ము ఎల్లమ్మ ప్రథమ వర్ధంతికి ఆయన హాజరై మాట్లాడారు.జాజిరెడ్డిగూడెం గ్రామంలో పార్టీ బలోపేతం కోసం కొమ్ము గోపాల్, కొమ్ము ఎల్లమ్మ చేసిన కృషి మరువలేనిదన్నారు.గ్రామంలో జరిగిన అనేక భూమి, కూలీ పోరాటాలలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. చనిపోయేంతవరకు నీతిగా, నిజాయితీగా ఉంటూ ఎన్ని వడదొడుకులు వచ్చినా ఎర్రజెండాను వీడలేదన్నారు.అంతకుముందు ఆయన మండలకేంద్రంలో నిర్మాణం జరుగుతున్న వీర తెలంగాణ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం భవన నిర్మాణం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు శిగవెంకన్న, సంపతివెంకన్న, సిగ శీను,శ్రీకాంత్,రవికుమార్, చెన్నబోయిన వీరయ్య, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కన్న తండ్రి వర్ధెల్లి బుచ్చిరాములు

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు**

**నవతెలంగాణ-సూర్యాపేట**



కార్యకర్తలకు కన్న తండ్రి లాంటి వారు వర్ధెల్లి బుచ్చిరాములు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో బుచ్చిరాములు ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నెమ్మాది పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చిరాములు పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా చేతబట్టి చిన్నతనంలోనే పోరాటాలకు దగ్గరయ్యారన్నారు. సూర్యాపేట ఆఫీస్ కార్యదర్శిగా పని చేసి కొద్దికాలంలోనే తుంగతుర్తి,సూర్యాపేట ఉమ్మడి డివిజన్‌వ్యాప్తంగా కూలీ, భూమి పోరాటాలు నడిపి పేద వర్గాలకు అండగా ఉద్యమాలు నిర్మించారని పేర్కొన్నారు.అదేవిధంగా ఆయన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, రాష్ట్ర కమిటి సభ్యులుగా, వ్యవసాయ కార్మికసంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పని చేశారని తెలిపారు.1989-95 వరకు సూర్యాపేట తాలూకాలో జరిగిన నిర్బంధాలు, హత్యలు దాడులు , దౌర్జన్యాలు ఎదుర్కోవడంలో కార్యకర్తలకు మనోధైర్యం కల్పించడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు.పేద కుటుంబాల నుంచి వచ్చిన కార్యకర్తలను నాయకులుగా తయారు చేయటంలో, కుటుంబాల పట్ల శ్రద్ధ పెట్టడంలో ముఖ్య పాత్ర వహించారని పేర్కొన్నారు.మారుతున్న రాజకీయా పరిస్థితులు, మతోన్మాద ఉదారవాద విధానాలు ముందుకు వస్తున్న సందర్భంలో బుచ్చిరాములు లేకపోవడం పార్టీకి నష్టమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-నూతనకల్**

ఇటీవల అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇమ్మారెడ్డి చొక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్, కాంగ్రెసనాయకులు తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ మృతురాలి చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి, నియోజకవర్గ నాయకులు గుగులోతు జయపాల్ నాయక్ మండల యూత్ అధ్యక్షులు సోమేశ్వర్ తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు, జాజిరెడ్డిగూడెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, వెంకన్నప్రసన్నకుమార్, చంద్రశేఖర్, నాగు, మహేందర్, నవీన్, సురేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధితునికి అండగా లయన్స్ క్లబ్

**నవతెలంగాణ-తిరుమలగిరి**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా గుణానికి మారుపేరు, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు,మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్యగౌడ్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని తొర్రూర్ రోడ్డు పెట్రోల్ బంక్ పక్కనే ఉన్న ఇంట్లో క్యాన్సర్ బాధతో బాధపడుతున్న బాలున్ని సన్మానించారు.ఆర్థికసాయంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మా రెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, లయన్ ఐతా శ్రీనివాస్, లయన్ డాక్టర్ సుందర్, తీపిరిశెట్టి లక్ష్మణ్, గణేష్, కృష్ణమాచారి, సంతోష్ లయన్ ఆర్‌పీ కాలియా తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో బెల్టులు సాధించిన విద్యార్థులు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**



తెలంగాణ రాష్ట్ర ట్రైక్వాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ట్రైక్వాండో మార్షల్ ఆర్ట్స్‌లో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను ఆదివారం నిర్వహించామని ట్రైక్వాండో కోచ్ జిల్లా ట్రైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి అంబేద్కర్ తెలిపారు. టెస్టుల్లో పాల్గొన్న హుజూర్నగర్ ట్రైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు ఎల్లో, యెల్లో వన్ గ్రీన్ బెల్టులు సాధించారన్నారు.పట్టణంలో రెండేండ్ల నుండి శిక్షణ పొందుతున్న విద్యార్థులు ట్రైక్వాండ్ మార్షల్ ట్రైనింగ్ సెంటర్లో పలువురు విద్యార్థులు అనేక రకాల బెల్టులు జిల్లా,రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించారన్నారు,ఇటువంటి పరీక్షల వల్ల విద్యార్థులలో బాల్యం నుండేశారీరక దారుఢ్యం కలగడం కాకుండా మానసిక ధైర్యం పొందుతారని తెలిపారు.

## విద్యార్థినికి ఎన్నారై ఆర్థికసాయం

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**



నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో పరుగు పందెంలో ప్రతిభ కనబరచడంతో విద్యార్థి ప్రతిఫలం గుర్తించి ఎన్నారై జూలూరు విశ్వకృష్ణ ఆదివారం ఆర్థికసాయం అందజేశారు.మండల కేంద్రానికి చెందిన మేడి అనూషకు ఇటీవల పరుగుపందెంలో ప్రతిభ కనబర్చడంతో పత్రికల్లోనూ, టీవీల్లోనూ కథనాలు ప్రచురితమయ్యాయి.దీంతో స్పందించి ఆత్మకూరు మండలకేంద్రంలోని విద్యార్థిని మేడి అనూష కుటుంబాన్ని ఎన్నారై శివకృష్ణ సందర్శించి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు.అనంతరం ఎస్సీ హాస్టల్, మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగేళ్ళ లక్ష్మీకాంత్‌రెడ్డి (లయన్స్‌క్లబ్ ఆఫ్ స్పందన ప్రెసిడెంట్), పోలీస్ సంఘం జిల్లా ప్రధాకార్యదర్శి ఎస్‌కె అబ్దుల్లా, భిక్షారెడ్డి, వి. సత్యనారాయణ, గుణగంటి భిక్షం, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశ్రేయస్సే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యం

- **ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్**

**నవతెలంగాణ-తుంగతుర్తి**



పేద ప్రజలకు సేవ చేయడం,దైవసేవతో సమానమని,ప్రజాశ్రేయస్సే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్.తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ అన్నారు.ఆదివారం మండలపరిధిలోని గుడితండా గ్రామపంచాయతీ పరిధిలోని పాతులోతు శ్రీను అనారోగ్య సమస్యతో బాధపడుతూ చనిపోయారు.వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థికసాయం కింద రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి రాములు,నియోజకవర్గ నాయకులు గుగులోత్ జయపాల్‌నాయక్,నల్గొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి,నూతనకల్ మండల నాయకులు ఎర్రోజుకృష్ణ, జాజిరెడ్డిగూడెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,ప్రసన్నకుమార్,జయరాజ్,ఉల్లెందుల వెంకన్న,కొమ్ము విజయకుమార్, లాలు నాయక్,వీరనాయక్, సురేష్,నాగు,సాయి,చంద్రశేఖర్, మహేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నవతెలంగాణ-మద్దిరాల**



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు చిన్న నాటి జ్ఞాపకాలను నెమర వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. అనంతరం తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు పురుషోత్తం, శేఖర్, వెంకన్న, హరికృష్ణ, కృష్ణారెడ్డి, భద్రారెడ్డి, శ్రీనివాస్, యోగీశ్వర్, వీరసోములు, మనోజ్, అంజయ్య, విద్యార్థులు గోల్డ్ సతీష్, సైదులు, రమేష్, లింగయ్య, హరీష్, ఉమ, సమ్మక్క, కళింగ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మహిళ మృతి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

విద్యుద్ఘాతంతో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. ఏఎస్సై వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన వీరబోయిన ధనమ్మ(29) తమ ఇంటిలోని ఇనుప వైర్(దండేం) మీద తడిసిన కండువా ఆరేస్తున్న సమయంలో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌లో సమస్యతో ఇంటికి మొత్తం విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మరణించింది.మృతురాలికి ఇద్దరుకూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.మృతురాలి భర్త గంగయ్య ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నల్లాని పాపారావు మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

- **కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటివెంకన్నయాదవ్**

**నవతెలంగాణ-మద్దిరాల**



కాంగ్రెస్ మండల నాయకులు నల్లాని సందీప్‌రావు తండ్రి నల్లాని పాపారావు మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు.పాపారావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు.మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లానాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు,నాగెల్లి అరుణ్‌కుమార్, గుండాల శ్యామ్‌సుందర్, నల్లాని సోమేశ్వరరావు,దగ్గుల మల్లయ్య,కిషన్‌రావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**నవతెలంగాణ-నూతనకల్**



వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టబద్రుల (గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకోవాలనీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వసుల అశోక్ యాదవ్ పట్టభద్రులను కోరారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ ఓటరుగా నమోదు కోసం ఫామ్ 18లో దరఖాస్తు చేసుకోవాలని,1-11-2023 నాటికి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు.సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ మరలా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. వచ్చేనెల 6 తేదీ చివరి రోజనీ, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సహా మీ ఓటు హక్కు ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను సమర్పించాలని,లేదా ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దీనికిగాను ఆధార్ కార్డు,ఓటర్ ఐడి,పాస్‌ఫొటో, డిగ్రీ మెమో లను తీసుకుని అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాల వద్ద నమోదు చేసుకోవచ్చని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 05, 2024 | www.navatelangana.com

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణం భరత్ నగర్ కాలనీలో, ఇటీవల అకాల మరణం చెందిన గుజ్జ యాదగిరి కుటుంబానికి, ఆదివారం పద్మశాలికి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. యాదగిరి కుటుంబ సభ్యులను డాక్టర్ చింతకింది మురహరి , చిక్క శ్రావణ్ కుమార్ కుటుంబమునకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కి చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు , భరత్ పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షులుగా ఎగిడి శ్రీశైలం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు కుర్మసంఘం నూతన కమిటీ ఎన్నికలో ఆదివారం అధ్యక్షులుగా ఎగిడి శ్రీశైలం ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీగా పత్తి వెంకటేష్, సహాయ కార్యదర్శులుగాబోడ మహేష్,దయ్యాల సంపత్ పాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులకు పూలమాలలు , శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఎన్నికైన వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పార్లమెంట్‌కు పార్టీలు సమాయత్తం

- సమావేశాలు, సన్నాహాలలో బిజీ బిజీ
- గోడలపై రాతలు,పోస్టర్లు

నవతెలంగాణ-భువనగిరి



రానున్న పార్లమెంట్ ఎన్నికలకు అన్ని పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కేంద్రంలో సమావేశాలు, సన్నాహాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.పార్లమెంట్ నియో జకవర్గం భువనగిరి పార్లమెంట్ లోకసభ నియోజకవర్గం 2007లో నియోజకవర్గం పునర్వ్యవస్థీకరణ ఫలితంగా ఈ నియోజకవర్గ నూతనంగా ఏర్పడ్డది. రంగారెడ్డి వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాలతో కలిపి దీని ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా నుండి ఇబ్రహీంపట్నం శాసనసభ నియోజకవర్గం, వరంగల్ జిల్లా నుండి జనగాం శాసనసభ నియోజకవర్గం, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నకిరేకల్, మునుగోడు, భువనగిరి శాసనసభ నియోజకవర్గంలో దీనిలో కలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం ఉండగా జనగాం నియోజకవర్గం జనగాం జిల్లాలో ,నల్గొండ జిల్లాలో నకిరేకల్ మునుగోడు ఉండగా భువనగిరి నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉంది.

**సన్నాహాక సమావేశాలు**

భువనగిరి పార్లమెంట్ లోకసభ నియోజకవర్గం ఎన్నికలు రావడంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీలు తమ కార్యకర్తల్లో ఎన్నికల వాతావరణం నింపడానికి ఇప్పటికే అసెంబ్లీ స్థాయిలలో నియోజకవర్గ సమావేశాలు నిర్వహించాయి.తమ నాయకత్వానికి ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు దశ దిశ నిర్దేశించాయి. ఎన్నికల సమరంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రాష్ట్ర నాయకత్వం వచ్చి వివరించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లు తెలుసుకుంటూ పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలను సమయత్వం చేస్తున్నాయి. పార్లమెంటు పోటీ చేసే అభ్యర్థులు తమ పేర్లను వాల్ రైటింగ్ ద్వారా గోడలు నింపి వేస్తున్నారు. మరోవైపు పెద్దపెద్ద వాల్‌పోస్టర్లను అంటిస్తున్నారు. రహస్యమంతనాలు జరుపుతూ ముందుకు పోతున్నారు. భువనగిరి నియోజకవర్గంలో మొదటగా బీజేపీ సమావేశం నిర్వహించింది. తర్వాత బీఆర్ఎస్ ,కాంగ్రెస్, సీపీఐ(ఎం)లు నిర్వహించాయి. కాంగ్రెస్ నుండి అత్యధిక అభ్యర్థులు పోటీకి దరఖాస్తులు చేసుకున్నారు. పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి బీసీలు టికెట్‌ను ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ నుండి జిట్టా బాలకృష్ణారెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డితో పాటు పలువురు పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. బీసీ టికెట్ కేటాయిస్తే మాజీ ఎమ్మెల్యే బూడిది బిక్షమయ్య గౌడ్, కొలుపుల అమరేందర్ టికెట్‌ను ఆశిస్తున్నారు.

**వాల్ రైటింగ్‌లు ,పోస్టర్లు**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పార్టీల నుండి అభ్యర్థుల పేర్లు ఖరారు కానప్పటికీ మండల కేంద్రాలలో వివిధ పార్టీలు ఇప్పటికే వాల్ రైటింగ్ చేశారు. వాల్ పోస్టర్లను అతికించారు. బీజేపీనుండి బూర నర్సయ్యగౌడ్ తనే అభ్యర్థి అని భావిస్తూ నియోజకవర్గ మొత్తం వాల్ రేటింగ్ వేశారు. అదే తరహాలో కాంగ్రెస్‌పార్టీ నుంచి పలువురు పార్లమెంటు నియోజకవర్గం పేరు మీద వాల్ పోస్టర్లు వాల్ రేటింగ్ లు చేస్తున్నారు. సీపీఐ(ఎం) నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తూ ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కార్యకర్తలకు పలు అంశాలపై స్పష్టత ఇస్తూ ముందుకు పోతున్నారు. తమ ఇండియాకుటంలో ఉన్నామని బీజేపీ అడ్డుకోవడమే తమ లక్ష్యంగా పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీష్ రావు స్వయంగా పాల్గొంటూ కార్యకర్తల్లో ఉత్తేజ నింపే ప్రసంగాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను కార్యకర్తల ద్వారా తెలుసుకుంటూ దిద్దుబాటు కార్యక్రమాలు చేస్తున్నారు.


**ఎన్నికలు, గెలుపులు**

భువనగిరి పార్లమెంట్ లోకసభ నియోజకవర్గం 2007లో పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పడ్డది మొదటి ఎన్నికలు 2009లో నిర్వహించారు. 2009లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (కాంగ్రెస్) 2014లో బూర నర్సయ్యగౌడ్ (టిఆర్ఎస్) 2019లో కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు(కాంగ్రెస్) విజయం సాధించారు. 2009లో నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 5,04,103 ఓట్లు సాధించగా సీపీఐ(ఎం) అభ్యర్థి నోముల నరసింహయ్య 3,64,215 ఓట్లు సాధించారు. 2014 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ 5.04.103 ఓట్లు సాధించారు. సమీప ప్రత్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 4,17,751 ఓట్లు సాధించారు. 2019 కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి5, 32,031, ఓట్లు సాధించారు బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ 5,27,023 ఓట్లు సాధించారు.

## యాదాద్రిలో భక్తుల రద్దీ

- క్యూ లైన్‌లో సొమ్మసిల్లిన మహిళ
- ఆదివారం ఒక్క రోజు ఆదాయం రూ.45 లక్షలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామిని దర్శించుకు నేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం సెలవురోజు కావడంతో కుటుంబ సమేతంగా ఇష్ట దేవుని సన్నిధిలో గడిపారు. క్యూ లైన్లలో రద్దీ కారణం గా ఒక మహిళ అస్వస్థతకు గురికాగా దేవస్థానం అధికారులు ప్రథమ చికిత్స నిర్వహించారు. దర్శనం అనంతరం ప్రసాద విక్రయాల దగ్గర కూడా రద్దీకనిపించింది. ఒక్క రోజే భక్తుల ద్వార దేవస్థానంకు రూ.45 లక్షల ఆదాయం సమకూరింది .ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,71,400,కైంకర్యములు రూ.5,916, సుప్రభాతం రూ.12,900 బ్రేక్ దర్శనం టికెట్లతో రూ.4,49,100 సత్యనారాయణ వ్రతాల టికెట్ల తో రూ.1,23,200 వాహన పూజలు రూ.21,100, దర్శనం రూ.4,80,000, ప్రచారశాఖతో రూ.49,790, పాతగుట్ట ఆదాయం రూ.40,510,కొండపైకి వాహన ప్రవేశం రూ.6,00,000, యాదఋషి నిలయం కిరాయిలు రూ.2,23, 190సువర్ణ పుష్పార్చన1,32,148, శివాలయంఆదాయం రూ.10,800, పుష్కరిణీ రూ.2,150, ప్రసాదవిక్రయం తో రూ.19,83,400, శాశ్వత పూజల తో రూ.35,000 ,కళ్యాణ కట్ట రూ.1,10,000 వ్రత కైంకర్యములు, గోశాల రూ.2,600 ఆదాయం వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

## విద్యా రంగ సమస్యలపై త్వరగా దృష్టి సారించి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్

నవతెలంగాణ-రామన్నపేట



విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మండల మహాసభ నిర్వహించారు. మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కంచి రవికుమార్(అదనపు బాధ్యతలు), ప్రధాన కార్యదర్శిగా మంకాల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా టేకుల మల్లారెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా కస్తూరి సోనీ, కోశాధికారిగా జనపాల చిన్న నరసింహ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతకుముందు ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు ఎంఏకే దత్, కొత్తపల్లి మల్లేశం ల చిత్ర పటాలకు పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుకుడాల గోవర్ధన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకులను ఆదర్శంగా తీసుకొని సభ్యులంతా సంఘాన్ని పటిష్టం చేయాలని అన్నారు. దత్తు సేవలు మరువలేనివని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, సిరిశాల కృష్ణయ్య నజీబ్, టీఎస్ యుటిఎఫ్ చిట్యాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొప్పని యాదయ్య, ఆశమల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- క్రీడలలో గెలుపోటములు సహజం
- యాదాద్రి భువనగిరి జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



క్రీడలు మానసికోల్లానికి దోహదం చేస్తాయని, ప్రేమ భావంతో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసాయని జిల్లా రగ్బీ అసోసి యేషన్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కాచారంలో రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ బీబీనగర్ లక్ష్మణ్ క్రీడాకారుల కోసం అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి ఆటలు ద్వారా జాతీయస్థాయి క్రీడాకారులు తయారవుతారన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని కొన్నిసార్లు ఓటమి కూడా అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేస్తుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బీబీనగర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ టోర్నమెంట్ క్రీడలలో బాలురు ఫైనల్ విజేత జనగాం, రన్నరప్ రంగారెడ్డి, బాలికల ఫైనల్ విజేత మహబూబ్ నగర్, రన్నరప్ సంగారెడ్డి జిల్లాల క్రీడాకారులు గెలుచుకున్నారు. ఈ రగ్బీ క్రీడలలో 30 జిల్లాలకు చెందిన బాల బాలికలు 850 మంది పాల్గొన్నారు. ఈ క్రీడలను స్థానిక ఎంపీటీసీ ఎడ్ల సుగుణమ్మ రామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేగు బాలనరసయ్య, డీవైఎస్ఓ ధనుంజయ్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ స్టాలిన్ బాబు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యక్షులు దశరథ రెడ్డి, జోసెఫ్, రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణం గణేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మంగళపల్లి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నదాన కార్యక్రమం**



కాచారం గ్రామంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ టోర్నమెంట్ జరుగుతున్నందున ఎంపీటీసీ సుగుణమ్మ-రాంరెడ్డి క్రీడాకారులకు, అతిథులకు సుమారు రూ.50 వేల ఖర్చుతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం

నవతెలంగాణ-బీబీనగర్



బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 16న జరిగే దేశావ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొండమడుగు పారిశ్రామిక ప్రాంతంలో గల స్టెర్లింగ్ స్టోనిక్స్ పరిశ్రమ యూని యన్ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుందని అన్నారు. కార్మిక రైతులు, పేదలు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుదంన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద విధానాలపై కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మునీశ్వర్ రెడ్డి, నాయకులు పిఎస్ మాలిక్, పంకజ్, అనిల్ దాస్ సుదర్శన్, మాలిక్, అప్పలరాజు, బాలరాజు, సుబ్రహ్మణ్యం, సురేష్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-రాజపేట



ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటు హక్కు దరఖాస్తుల స్వీకరణ 6వ తేదీన ముగి యనుందని అందరూ ఓటు నమోదు చేసు కోవాలని బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు కూడా ఓటరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, నియోజకవర్గ యువజన నాయకులు కటకం స్వామి మోత్కుపల్లి నవీన్ ,రెడ్డబోయిన రాజు, మండల యువజన నాయకులు మంత్రాల సుమన్, దేవనపల్లి గణేష్, చిగుళ్ల గణేష్, తుమ్మ ప్రశాంత్, కలకుంట్ల క్రాంతి, కలకుంట్ల భాను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

- బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-భువనగిరి





పట్టణంలోని బీచ్ మహిళ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కోడి భవ్య (15) గాదె వైష్ణవి(15) అనే ఇద్దరు విద్యార్థునులు హాస్టల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఇద్దరు విద్యార్థులకుచెరో 20 లక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించి ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ సాయి కృప డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్సీ హాస్టల్ లో ఈ ఘటన చోటు చేసుకుందని విద్యార్థినులను కౌన్సెలింగ్ పేరుతో పిఈటి, వార్డెన్, ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేసినారన్నారు. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించకపోవడం కనీసం కుటుంబాలను పరామర్శించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వ ఉద్యోగం చెరో రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ భువనగిరి జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ నాయకులు నర్సింహా చంద్రమౌళి అశోక్ కుమార్ సాయి కిషోర్ పాల్గొన్నారు.

**కోడి భవ్య, గాదే వైష్ణవిల మరణాల పై న్యాయ విచారణ జరిపించాలి**

పట్టణంలోని ఎస్సీ గురుకుల పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న కోడి భవ్య, గాదే వైష్ణవి లు ఆకస్మికంగా చనిపోవడం అనేక అనుమానాలను రేకెత్తిస్తుందని,చనిపోవడానికి ముందు వారిద్దరు వ్రాసిన సూసైడ్ నోట్ ను వాళ్ళే రాశారా దానివెనుక ఎవరివైన ప్రోద్బలం,బెదిరింపులు తదితర అనేక అనుమానాలపై సిట్టింగ్ జడ్జీ చేత విచారణ జరిపించాలని లిప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత,ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్, రేగు శ్రీశైలం, పీ డీ ఎస్ యుజిల్లా నాయకులు ఆర్.ఉదయ్ లు డిమాండ్ చేశారు.ఏది ఏమైనా ఎంతో భవిషత్ ఉన్న భవ్య, వైష్ణవి ల మరణాలు చాలా బాధను, ఆవేదనను కలిగించాయన్నారు. వారి తల్లి తండ్రుల కన్నీళ్లను,బాధను ఆపడం ఎవరికి సాధ్యం కాదని,చనిపోయిన విద్యార్థినీల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం చెరో యాభై లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని,వారివి హత్యలని తేలితే చట్టపరంగా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి**

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఎస్సీ హాస్టల్ భవనం ముందు అనంతరం ఏరియా హాస్పిటల్ ముందు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ,ఏఐటియుసి జిల్లా కార్యదర్శులు ఉప్పుల శాంతి కుమార్ , బండి జంగమ్మ, ఎండి ఇమ్రాన్ సంయుక్తంగా మాట్లాడారు. ఘటనపై కలెక్టర్ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు .ఈ ఆత్మహత్యలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తు పూల అభిలాష్, జానీ సాయి చరణ్ దుర్గాప్రసాద్ బన్నీ రామ్ చరణ్ పాల్గొన్నారు.

**ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు న్యాయం చేయాలి**

**భువనగిరిరూరల్:** ఎస్సీ గురుకుల హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినులకు న్యాయం చేయాలని యాదవ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అయినా బాధితులకు మద్దతుగా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి యాదవ్, నరేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

## మెరుగైన ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మెరుగైన ఆరోగ్యంపై ఆలేరు మండల వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పిహెచ్సి డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు . ప్రజలు మెరుగైన ఆరోగ్యం గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల నవ తెలంగాణ రిపోర్టర్ యేలుగల కుమారస్వామి పలు అంశాల గురించి అడగగా , ఆదివారం ఆయన మాట్లాడుతూ పూరితమైన జ్వరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైరల్ ఫీవర్ నివారణ కొరకు వైద్య బృందం మండలంలోని పలు గ్రామాలలో పనిచేస్తుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తో పాటు, ఈ పరిసర ప్రాంతాలలో చెడు విషపు నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. మంచినీరు కాచి వడపోసిన నీరు ప్రతి ఒక్కరు ఉపయోగించాలను కోరారు. కుష్టు వ్యాధి నివారణ కొరకు ప్రజల కి అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్పర్శ లేని తెల్లటి పసుపు రంగు కలిగిన మచ్చల కించేందుకు లేప్రాసెస్ పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. గాంధీ వర్ధంతి రోజు నుండి 14 రోజులపాటు మండలంలోని పలు గ్రామాలలో ఏఎన్ఎం, ఆశ ఆరోగ్య కార్యకర్తలచే ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. స్పర్శ కోల్పోయిన వారికి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరు నెలల పాటు తగిన కోర్సు ద్వారా వ్యాధి నివారణ చర్యలు చేపడతామన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు

- విద్యతోనే సమాజంలో గౌరవం, ముందడుగు సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్

నవతెలంగాణ-భువనగిరి

ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు ప్రవర్తనలతో ఉన్న సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చునని మనస్తత్వ నిపుణులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ వాయిదా సుల్తానా అధ్యక్షతన ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునస్మరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని తెలిపారు. ,విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిం చుకోవాలన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం యూనియన్ నాయకులు కట్టా శేఖర్, ఉపాధ్యాయ బృందం సువర్ణ ,రజిత లతోపాటు విద్యార్థి నులు పాల్గొన్నారు.

## కులవృత్తుల అభివృద్ధి బిజేపి తోనే సాధ్యం

- పివి .శ్యామ్ సుందర్ రావు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

సమాజంలో అణగారిన వర్గాలు, కుల వృత్తుల అభివృద్ధి మోడి ప్రభుత్వం తోనే సాధ్యమని బీజేపీ భువనగిరి పార్లమెంటు కంటెస్టెడ్ ఎంపీపీ పీవి. శ్యామ్ సుందర్ రావు అన్నారు. ఆదివారం పోచంపల్లి మండల కేంద్రం రజక వాడకలో జరిగిన రజక వృత్తిదారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ఈ మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని రజకులు వృత్తిని ఇండస్ట్రీ గా తీర్చిదిద్ది తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. అంత్యోదయ ఆలోచనతో మోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర లోన్, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లాంటి పథకాలను ఉపయోగించుకోని రజక వృత్తిదారులు లాండ్రి, డ్రైక్లీనింగ్ షాపులు ఏర్పాటు చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం పోతంశెట్టి రవీందర్ నర్ల నర్సింగరావు యెన్నం శివకుమార్ చిక్క కృష్ణ చింతల రామకృష్ణ కొంతం శంకర్ నోముల గణేష్ పిట్టల అశోక్ కొండెం ఉపేందర్, దోర్నాల సత్యం మేకల చొక్కరెడ్డి, బందిరాల సుశీల, రచ్చ సత్యనారాయాణ తండ రమేష్ ,రచ్చ కరుణాకర్, వల్లదాస్ మహేందర్ శ్రావణ్ ముటపూరం రవి ,కుల సంఘం నాయకులు దుబాయ్ నర్సిహ్మ ఇబ్రహీం పట్నం అంజయ్య ,చేరాల చిన్న నర్సిహ్మ ,చెరాల లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పి.లక్ష్మీకాంత్ కోరారు. పట్టణంలో జర్నలిస్టులు చేపట్టిన దీక్షలు ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరానికి లక్ష్మీకాంత్ వచ్చి జర్నలిస్టులకి పూలదండలు వేసి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ చౌటుప్పల్‌లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో జర్నలిస్టులకుఇండ్లస్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

### యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఉపేందర్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా సాల్వేరు ఉపేందర్‌ను రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి నియామకం చేశారు. ఆదివారం స్థానికంగా ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశం లో అధికారం లో వచ్చే వరకు యువజన కాంగ్రెస్ కృషి చేస్తుంది అని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు శివ సేనా రెడ్డికు , గౌట్ విప్ బీర్లా ఇలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ కి, అసంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీకి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పొత్నాక్ ప్రమోద్ కుమార్, తాంగ్గలపల్లి రవి కుమార్ కి ,పోతం శెట్టి వెంకటేష్‌కి బర్రె జహంగీర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

### భవ్య వైష్ణవి మృతదేహాలపై గాయాలు

నవతెలంగాణ-భువనగిరి



ఎస్సీ హాస్టల్ విద్యార్థులు భవ్య వైష్ణవి మృతదేహాలపై తీవ్రమైన గాయాలు వాతలు పండ్లతో కొరికిన గాయాలు ఉన్నట్లు భవ్య అక్క కృష నవ తెలంగాణతో తెలిపారు పోస్టుమార్టం అనంతరం బాడీని మాకందించాలని తీవ్రమైన గాయాలు ఉన్నట్లు తెలిపారు వార్డెన్ పి ఈ టి ఆటో నిర్వాహకులు ఆంజనేయులు వంట మనిషిని విచారించి వారిపై చర్య తీసుకోవాలని కోరారు పోస్టుమార్టం రిపోర్టును, పోలీసులు పంచానామాను బయటపెట్టాలని కోరారు కోరారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

నవతెలంగాణ-ఆలేరుటౌన్




విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ అన్నారు. పట్టణంలో పాఠశాల ఆ వ ం ణ ల ో స్వపరిపాలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. డాక్టర్లను, ఇంజనీర్లను, లాయర్లను, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఎవరిని తయారు చేయాలన్నా ఉపాధ్యాయులే కీలకమన్నారు. విద్యార్థులు శ్రద్ధాసక్తులతో శ్రమిస్తే విజయం సాధించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయినిగా సీస హాసిని, ఎంఇఓ గా ఆలేటి రేవంత్, డిఇఓ గా జెట్ట మణిదీప్, డిప్యూటి ఇఓ గా గందమల్ల గౌతమ్, కలెక్టర్ గా వస్తం సంజయ్, డిప్యూటి కలెక్టర్ గా ఆరె మహేశ్, ఎంఎల్యే గా గ్యార నిఖిల్, మంత్రిగా మాలోతు సందీప్, డాక్టర్లుగా పత్తి నంద కిశోర్, తునికి సాహితి, మంగ హంసిక, ఎంపి గా కంకల రేఖాశ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మీ, పెండెం విజయ భవాని, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, గుండు లలిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని తదితరులు పాల్గొన్నారు.

## సక్రీ కుటుంబానికి న్యాయం చేయాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

పోలీసు దెబ్బలకు 2020లో మృతి చెందిన అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామానికి చెందిన కేతావత్ సక్రి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సక్రి కుటుంబ సభ్యులు బంజారా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సక్రి మృతి సందర్భంగా ఎస్పి, కలెక్టర్ ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కుటుంబం వీధిలో పడిందన్నారు. సక్రి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతోపాటు 4లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలు నాయక్,నాగు నాయక్, సిద్దు నాయక్ మాలోతు దశరథ నాయక్, జనార్దన్ నాయక్,నెహ్రూ నాయక్ పాల్గొన్నారు.



## మేజర్లకు నీరు..!

- తీరనున్న తాగునీటి సమస్య

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని పలు మేజర్లకు ఆదివారం నీటి విడుదల చేశారు.మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు,రైతులు ఎమ్మెల్యేను మూడూ రోజుల కింద కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని, జిల్లా మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిని కలిసి తాగునీటి అవసరాలకు తగిన నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని పలుమార్లు కోరారు. దీంతో ఆదివారం మేజర్లకు నీటిని విడుదల చేశారు.తాగు,సాగునీటి సమస్య తీరుతుందని రైతులు తెలిపారు.నీటి విడుదల మరో మూడు నాలుగు రోజులు కొనసాగనుంది.

# తండ్రి బాటలో కూతురు

- నల్గొండ ఎంపీ పోటీలో కోమటిరెడ్డి కూతురు శ్రీనిధి..?
- మొదలైన కాంగ్రెస్ కసరత్తు

**నవతెలంగాణ-నల్గొండటౌన్**

నల్గొండ ఎంపీ సీటుపై కాంగ్రెస్ నాయకులు కసరత్తు మొదలైంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ఊపు కనిపిస్తోంది. మరికొద్ది నెలల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ కోసం నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నల్గొండ ఎంపీ సీటుకు ఇప్పటికే నల్గొండ సీటు కోసం జానారెడ్డి కుమారుడు రఘువీర్ దరఖాస్తు చేసుకోగా.. తాజాగా భువనగిరి టికెట్ కోసం కోమటిరెడ్డి చంద్రపవన్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. నల్గొండ ఎంపీ సీటు నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూతురు శ్రీనిధి దరఖాస్తు




చేసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. నల్గొండ నుంచి నల్ల మాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీలుగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో జరగనున్న ఎన్నికల్లో తమ సిట్టింగ్ స్థానాలను నిలబెట్టుకునేందుకు బలమైన అభ్యర్థుల కోసం కాంగ్రెస్ అధిష్టానం కూడా కసరత్తు చేస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ నేతల చూపు నల్గొండ ఎంపీ సీటుపై పడినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం నల్గొండ ఎంపీ అభ్యర్థిగా కోమటిరెడ్డి కూతురు శ్రీనిధి పోటీలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. కోమటిరెడ్డి కుటుంబం నుంచి భువనగిరి టికెట్ కోసం కోమటిరెడ్డి పవన్ ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారు. జానా రెడ్డి తనయుడు రఘువీర్ కూడా నల్గొండ సీటుకు దరఖాస్తు చేసుకున్నారు. అంతేకాదు ఎంపీ సీటు ఇస్తానని పార్టీ హామీ ఇచ్చిందని పటేల్ రమేష్ రెడ్డి చెబుతున్నారు. పటేల్ రమేష్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం గమనార్హం. మరి ఎంపీ టిక్కెట్ ఎవరికి దక్కుతుందో చూడాలి.

## సహాయం కోసం కుటుంబం ఎదురుచూపులు

- బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న బాలుడు

**నవతెలంగాణ-నిడమనూరు**



మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఎడవెల్లి వెంకన్న, కృష్ణవేణి దంపతుల చిన్న కుమారుడు భరత్(12) ఏడాదికాలంగా బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు.హైదరాబాదులోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.తల్లిదండ్రులు ఆర్థికస్తోమతకు మించి ఇప్పటివరకు రూ.25 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇంకా సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో ఆదంపతులు కొడుకును రక్షించుకోవడం కోసం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.గ్రామంలో యువకులు పరిస్థితిని తెలుసుకొని ఆ కుటుంబానికి తక్షణసాయంగా రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు.ఇంకా మెరుగైన వైద్యం అందించి, సర్జరీ చేయడానికి సమయం దగ్గర పడుతుండడంతో ఆ దంపతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. దాతలు ఎవరైనా ఉంటే తోచిన సాయం చేసి తమ కుటుంబానికి అండగా నిలబడాలని వెంకన్న కృష్ణవేణి కోరుతున్నారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి

**నవతెలంగాణ-శాలిగౌరారం**



విద్యుద్ఘాతంతో రైతు మృతిచెందిన సంఘటన ఆదివారం మండలకేంద్రంలో జరిగింది. ఎస్ ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. శాలిగౌరారం గ్రామానికి చెందిన రైతు జోగు మల్లయ్య (48) ఆదివారం ఉదయం రోజు మాదిరి గానే జాలోనిగూడెం శివారు లోని పొలం వద్దకు వెళ్లాడు.. పొలం లో తిరిగి బోరు మోటార్ వద్దకు వెళ్లాడు. విద్యుత్ మోటార్ నీరు పోయక పోవడం వల్ల అక్కడ ఉన్న సర్వీస్ వైర్ ను పరిశీలిస్తుండగా తేలిన వైర్ రైతు మల్లయ్య చేతికి తాకడం తో అక్కడి కక్కడే మృతి చెందాడు. విగత జీవి గా పడి ఉన్న మల్లయ్యను గొర్రెలు కాసే వాళ్లు చూసి కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రమాద స్థలికి వెళ్లి మల్లయ్య మృత దేహాన్ని చూసి బోరున విలపించారు. మృతుడు మల్లయ్యకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని కుమారుడు అరవింద్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ సతీష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్ట్ మార్టర్ నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

## రేషన్ డీలర్ల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-మర్రిగూడ**

చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో గల మండలంలోని శివన్నగూడ,మర్రిగూడ, కుదబాక్షపల్లి గ్రామాలలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణా డీలర్ల ఎంపికకై దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.శివన్నగూడ (ఎస్సీ),మర్రిగూడ (జనరల్),కుదబాక్షపల్లి (బిసి) రిజర్వ్ అయ్యాయని.పదవ తరగతి పాసై18 నుండి 40 ఏండ్ల లోపు వయసు గలవారు అర్హులని.ఆసక్తి గలవారు పదవ తరగతి మార్కుల మెమో,కుల,ఆదాయ ధ్రువపత్రాలు,మూడు కలర్ ఫొటోలు,250 రూపాయల రుసుముతో పాటు గెజిటెడ్ అధికారితో అటే స్టేడ్ చేయించి ఈ నెల 8 సాయంత్రం ఐదు గంటల వరకు చండూరు ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.రాత పరీక్ష ఆధారంగా డీలర్ల ఎంపిక జరుగుతుందని, ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు చండూరు ఆర్డీవో కార్యాలయంలో పరీక్ష నిర్వహించబడుతుందని,13వ తేదీ ఉదయం10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంబంధిత కార్యాలయంలో పొందగలరని పేర్కొన్నారు.

## నేడు క్రీడాపోటీలను ప్రారంభించనున్న మంత్రి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్**

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొంటారని ఐసిడిఎస్ పిడి. కృష్ణవేణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం అనంతరం జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంత్రి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతి



**నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్**

కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య, బొడ్డు లక్ష్మి లు ఆదివారం ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డికి నాగార్జున సాగర్‌లోని వారి నివాసంలో వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నా యన్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుందన్నారు. ఏడాదికిసుమారు 550 మంది చెట్టుపై నుంచి జారి పడుతున్నారన్నారు.వీరిలో 180 మంది చనిపోయారన్నారు. రియల్ వ్యాపారంతో ధరలు పెరగడంతో తాటి ఈత చెట్లను నరికి వేస్తున్నారని తెలిపారు. రోజు రోజుకు వనాలు తరిగిపోతున్నాయని తెలిపారు. లిక్కర్ బెల్టు పాపుల వలన కల్లు అమ్మకాలు పడిపోతున్నాయన్నారు. ఎజెన్సీ ఏరియాలో సొసైటీలు రద్దు కావడంతో అక్కడి గీత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.1991లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కలుగీత కార్మికుల సంక్షేమం కోసం కల్లుగీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంస్థ ఏర్పాటయ్యిందన్నారు.గీత కార్మిలకు రుణాలు ఇవ్వడం, నీరా తాటి ఈత ఉత్పత్తుల శిక్షణాకేంద్రం ఏర్పాటు, నందనం లో 5 ఎకరాల భూమి కొనుగోలు తదితర కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం మండల అధ్యక్షులు నర్సింగ్ సైదులు,కాట్నం యాదగిరి,కాసాని సత్తయ్య, దేవరకొండ లింగయ్య తదితరులు ఉన్నారు.



## రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం

**నవతెలంగాణ-నకిరేకల్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రతులను ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్లకు కట్టబెట్టాలని కుట్ర చేస్తుందన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన పెట్టుబడిదారీ వర్గానికి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య, రైతు సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, గింజల లక్ష్మి, బచ్చుపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.



## విజన్ రూపొందించుకొని అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం

**నవతెలంగాణ-నకిరేకల్**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కోసం విజన్ రూపొందించుకొని ముందుకు సాగాలని పార్లమెంటు నాయకులు పివి.శ్యాంసుందర్రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ బీజేపీ ఆధ్వర్యంలో విజన్ భువనగిరి పార్లమెంటు కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు అభివృద్ధి కోసం మూసి ప్రక్షాళన కోసం తాను 108 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించినట్లు చెప్పారు. అదేవిధంగా ఈనెల 6న పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ విజన్ పై చర్చ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, మేధావులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు మండల వెంకన్న, యానాల శ్రీనివాసరెడ్డి, గుడుగుంట్ల సాయన్న, పల్స శ్రీను గౌడ్, గర్రె మురళి పాల్గొన్నారు.

## క్యాన్సర్ బారి నుండి రక్షించుకోవాలి

**నవతెలంగాణ-భువనగిరి**




పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా క్యాన్సర్ బారినపడే అవకాశాలు తక్కువగా ఉంటాయని పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలోని జెల్లా శంకర్ స్థాపించిన అమ్మఒడి అనాథాశ్రమంలో ఎంసీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ పండ్లు, కూరగాయలు, పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పును అధిగమించవచ్చని ఆయన అన్నారు. క్యాన్సర్‌కు కారణమయ్యే ధూమపానం, మద్యపానం, గుట్కా, జర్దాకిల్లీ లాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. క్యాన్సర్ నివారణ కోసం మహ్మద్ చాంద్ ఖాన్ (ఎం సి కే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం సి కే ఫౌండేషన్ అధ్యక్షులు బండారి బాబూరావు, కార్యదర్శి తొర్రి సురేష్, ఆర్గనైజర్ ఖాజాభాయి, మహ్మద్ ఆదిల్ కైఫ్, రమేష్ యాదవ్,హరిదీఫ్, మహ్మద్ షమీ, స్మరణ్ , ఆశ్రమ నిర్వాహకులు సుమిత్ర, మహ్మద్ అలీ, అంజి, పాల్గొన్నారు.

## మూడు డీఏలను వెంటనే ప్రకటించాలి

- టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**

పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే



మంజూరు చేయాలని టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి కోరారు. జిల్లా కేంద్రంలోని యూటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.నూతన పిఆర్సీని 1 జూలై 2023 నుండి అమలు చేస్తూ 30 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని, ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస వేతనం రూ.9 వేల కు తగ్గకుండా చూడాలని, వారికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని, ఏక మొత్తంలో ఏరియర్స్ ను చెల్లించాలని, మెడికల్ అలవెన్స్ ను రూ.600 నుండి రూ.2000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా యాక్ట్ 1/2005, 37/2005 ను రద్దు చేయాలని,ఈహెచ్ఎస్ కింద అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో స్పెషలిస్టులచే నాణ్యమైన వైద్యం అందించాలని, క్యాష్ లెస్ ట్రీట్మెంట్ చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వి.బంగారయ్య, బిఎస్ఎన్ఎల్. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పరిపూర్ణాచారి, జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండి. అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్, వనం వాణిశ్రీ, టాప్రా సీనియర్ రాష్ట్ర నాయకులు కుంభం సత్తిరెడ్డి, టాప్రా నల్గొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల భిక్షమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వై.సత్తయ్య, కే. వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు కోడి మల్లయ్య , టి.కౌసల్య, సిహెచ్. బిక్షమయ్య, పుణ్యమూర్తి లింగయ్య, సీనియర్ నాయకులు ఏఎస్ఆర్. ఆంజనేయులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత డాక్టర్ సుమన్‌కల్యాణ్‌కు సన్మానం

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

పట్టణ కేంద్రానికి చెందిన జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్‌కు జిల్లా ఉత్తమ అవార్డు పొందారు. ఆదివారం స్థానిక విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు.డాక్టర్ సుమన్ కళ్యాణ్ కు ఉత్తమ అవార్డు రావడం చౌటుప్పల్ పట్టణానికి ఎంతో గర్వకారణంగా ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం మెడికల్ అసోసియేషన్, సోమనాథ క్షేత్ర కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ సుమన్ కళ్యాణ్ కు ఘనంగా శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయ విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మండలోజు సుభాష్ చంద్రచారి ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి కిరాణ అసోసియేషన్,మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి,అయ్యాడపు ప్రతాపరెడ్డి వర్తక సంఘం అధ్యక్షులు వీసం చంద్రారెడ్డి ప్రతినిధులు వనం రాజు,దండం సత్తిరెడ్డి,నల్ల పర్వతాలు యాదవ్,సుంచు రాజు,వీరమల్ల సూర్యనారాయణ ,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,వెంకటేశం,జగదీష్, సురేందర్ రెడ్డి,వెంకటేష్,మల్లేష్, నరసింహ,వెంకటేష్, నరసింహ, భాస్కర్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు కాదు

**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**



సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు కాదని ధర్మోజీగూడెం తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ కాలపరిమితి పూర్తయిన సందర్భంగా శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మానం సమావేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధారపు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేష్,తాజా మాజీ వార్డు మెంబర్లను,మాజీ కో ఆప్షన్ సభ్యులను గ్రామ ప్రజలు,గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలు గ్రామపంచాయతీ లోని ప్రజలకు అనేక సేవలు అందించడంతోపాటు సంక్షేమంలో, అభివృద్ధిలో గ్రామపంచాయతీని ముందంజలో నిలుపుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ ఉప సర్పంచ్ కొంతం రామకృష్ణ రెడ్డి వార్డు సభ్యులు పగిళ్ల శశికళ,ఊదరి జయమ్మ,ఏనుగు రవీందర్ రెడ్డి, పిసాటి బాలమణి,జంగం నవీన్,ముటుకులోజు ఉమా కో ఆప్షన్ సభ్యులు గుర్రం రవీందర్,డాకోజి లలిత గ్రామ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త కొంతం భాస్కర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలి

- ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

**నవతెలంగాణ-భువనగిరి**

క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 10న జరగబోయే తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో పాల్గొనే యాదాద్రి భువనగిరి జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) మైదానంలో జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వమించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే జెండాఊపి ప్రారంభించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిల్లా కేంద్రంలో క్రీడాకారుల కోసంఅత్యధిక సౌకర్యాలతో స్టేడియం ఏర్పాటు కోసం మంత్రి మొదటి సంతకం స్థలాన్ని కేటాయించే విషయంలో చేశారని తెలిపారు. అండర్ 8,10,12,14 ,16 ఏండ్ల ల బాలబాలికలకు వేరువేరుగా 60మీ.100మీ. 300మీ.400మీ.600మీ. 2000మీ. లాంగ్ జంప్, షాట్ పుట్ నందు బాల బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకి మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ అతిథులచే అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అథ్లెట్స్ ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ , జిల్లా కోశాధికారి గోనూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాటూరి వినోద్, సంయుక్త కార్యదర్శి, ఆంబోజు అనిల్ కుమార్, ఎర్ర యాదగిరి, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, సునీల్, మల్లేష్, సతీష్, కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు, రఘువీర్ సింగ్, మహేష్, లావణ్య, శేఖర్, జ్యోతి, అనిత, అజయ్, నవీన్, సాయి, పవన్, సచిన్, రాకేష్, సింధు గణేష్, సాయి, సునీల్, మహేష్, శ్రవణ్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల,పేదల కడుపు కొట్టే విధంగా కేంద్ర బడ్జెట్

**నవతెలంగాణ-గుండాల**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల,పేదల కడుపు కొట్టే విధంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ఆరోపించారు.కేంద్ర బడ్జెట్ పై ఆయన మోత్కూరు లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి ప్రతి సంవత్సరం బడ్జెట్ లో నిధుల కేటాయింపు తగ్గిస్తుందని 2023-2024 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన 87వేల కోట్లతో పాటు మరో రూ..15వేల కోట్ల వరకు చేసిన పనులకు బకాయిలు ఉన్నాయని తెలిపారు.గత ఏడాది కంటే తక్కువ కేటాయింపులు చేసి,ఎక్కువ బడ్జెట్ కేటాయించినట్లు అబద్ధం ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.దేశంలో ఉపాధి కూలీలకు పని కల్పించటానికి రెండు లక్షల బడ్జెట్ అవసరం ఉందని నిపుణులు చెప్పిన కేంద్రం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల ఈ ఏడాది 1/3 వంతు ఉపాధి కూలీలు పనికి దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు.ప్రజా పంపిణీ, విద్య,వైద్యం, గృహనిర్మాణం, ఉపాధిహామీ తదితర పథకాలకు బడ్జెట్లో సరియైన నిధులు కేటాయించకుండా, కార్పొరేట్ పక్షపాత వైఖరి మరోసారి మోడీ ప్రభుత్వం రుజువు చేసిందని విమర్శించారు.



## గ్రామాలభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్

**నవతెలంగాణ-మర్రిగూడ**

గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే ఆ గ్రామానికి కర్త కర్మ క్రియ సర్పంచ్ చేనని గ్రామాల అభివృద్ధి వారితోనే సాధ్యమవుతుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మేటి చందాపురం గ్రామపంచాయతీ లో సర్పంచ్ తో,వార్డ్ మెంబర్లను ఐదేండ్ల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు వారిని శాలువాలతో సన్మానించి మాట్లాడారు.గతంలో తను కూడా సర్పంచ్‌గా పనిచేశానని గ్రామానికి సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి, ఉప సర్పంచ్ చిలువేరు రాములు,వార్డు మెంబర్లు అయితగోని గణేష్, అశ్విని, మల్లయ్య, రాధిక, అనూష, బక్కమ్మ సోములమ్మకో ఆప్షన్ నెంబర్లు దొడ్డి శీను,పద్మ, లింగస్వామి, రవి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అశోక్ గౌడ్, శంకర్ పాల్గొన్నారు.



## సర్పంచ్,వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం

**నవతెలంగాణ-గుండాల**



ఇటీవల సర్పంచ్ పదవీకాలం పూర్తి చేసుకున్న ముశిపట్ల గ్రామ సర్పంచ్ పైళ్ల విజయ నర్సిరెడ్డి మరియు వార్డు సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పైళ్ల విజయ నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి,సేవ చేసే అవకాశం కల్పించడం మా అదృష్టం అన్నారు.ఐదు సంవత్సరాల పదవీ కాలంలో గ్రామ అభివృద్ధికి సహకరించిన అధికారులు,గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ వేముల సుదర్శన్ ఉపసర్పంచ్ కేమిడి మల్లేష్ వార్డు సభ్యులు కొల్లు సునీత, గోశెట్టి పావని, బూషిపాక శ్రీను,కొల్లూరి జ్యోతి, మొయినుద్దీన్, శాగంటి లత గ్రామస్తులు కొల్లు రమేష్, తండా సత్తయ్య, బుషిపాక రమేష్, అయిలయ్య, ఉపేందర్, భీమిడి వెంకటరెడ్డి,యాదగిరి, శివశంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గోలి అమరేందర్ రెడ్డికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డు

నవతెలంగాణ-నలగొండ కలెక్టరేట్




హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ దక్కన్ హోటల్లో శనివారం రాత్రి జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో లైన్స్ క్లబ్ లో వివిధ హెూదాలో పనిచేస్తూ సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పార్టీ హిల్ చేతుల మీదుగా లయన్ గోలి అమరేందర్ రెడ్డి అప్రిసేషన్ సర్టిఫికెట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ మందడి నర్సిరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం సి మెంబర్స్ డాక్టర్ సుచరిత, సూరెడ్డి సరస్వతి, జిల్లా దశరథ, కంభంపాటి కోటేశ్వరరావు, బుక్క ఈశ్వరయ్య, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, లయన్స్ ప్రముఖులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పనకు కృషి చేయాలని వినతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఎంజెపి గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత కల్పనకు కృషి చేయాలని కోరుతూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో స్థానిక బీసీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయులు కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేదని సెలవుల్లో తొలగించడం జరుగుతుందని దీంతోపాటు సెలవుల్లో వేతనం ఇవ్వడం లేదని తమకు ఉద్యోగ భద్రత కల్పించడానికి 12 నెలల వేతనం అందజేస్తూ సిఆర్టి లుగా గుర్తించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథి ఉపాధ్యాయులు శర్మ, సైదులు, వీరబాబు, అంజయ్య బుజ్జిబాబు, శ్రావణి, ధనలక్ష్మి, స్వాతి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శారీరక, మానసిక ప్రవర్తనలో మార్పులు

- ఆత్మహత్య ఆలోచనలకు. అడ్డుకట్ట వేయాలి
- మనస్తత్వ నిపుణులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

నవతెలంగాణ-భువనగిరి



విద్యార్థులలో వచ్చే మానసిక సమస్యలతో సతమత మావయ్యే వారిని గుర్తించి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు మరోవైపు అధికారులు వారిలో అవగాహన ప్రయత్నం చేయాలి. చుట్టుపక్కల ఉన్నవారు వారి ఆలోచనలు బహిరంగంగా పంచుకోవడానికి మద్దతు ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒకరికి ఒకరు మద్దతు చేయాలి కానీ ప్రస్తుత సమాజంలో అలాంటివి జరగడం లేదు. వారు అనేక ఆందోళన గురవుతూ ఆత్మహత్యల వైపు ప్రయాణిస్తున్నారు. వాటిని గుర్తించడంలో నేటికీ విఫలమవుతున్నాం. చిన్న కుటుంబాలు విడిపోవడం ఒక కారణంగా భావించవచ్చు. యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం రాత్రి ఇద్దరు అమ్మాయిలు భయాందోళనకు గురికావడం లేక వారి లో వచ్చిన శారీరక మానసిక ప్రవర్తనలో మార్పులు కారణమై ఉండవచ్చని వివిధ ఆరోపణలు వచ్చాయి ఈ సందర్భంగా ప్రముఖ మనస్తత్వ శాస్త్ర నిపుణులు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్‌తో నవతెలంగాణ ఇంటర్వ్యూ

**ప్ర: అసలు పిల్లలలో మానసిక సమస్యలు ఎందుకు వస్తాయి?**

పేదరికము, హింస గురికావడం, శారీరక, మానసిక మార్పుల కారణంగా పిల్లల్లో ముఖ్యంగా 10 ఏళ్ల నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఆరుగురిలో ఒకరికి మానసిక సమస్యలు వస్తాయి. 3.6 శాతం ఆందోళన, 1.1శాతం డిప్రెషన్ లోకి వెళ్తారని తెలిపారు.

**ప్ర: ప్రవర్తన లో ఎలాంటి మార్పులు వస్తాయి?**

10 నుండి 15 సంవత్సరాల పిల్లలలో లేక 15 నుండి 19 సంవత్సరాల పిల్లల్లో వారి ప్రవర్తనలో మార్పులు అనేకం వస్తుంటాయి వారికి అటెన్షన్, డిప్సిటీ హై పవర్ ఆక్టివ్ డిజార్డర్, ఏకాగ్రత లేకపోవడం, హై పవర్ ఆక్టివ్ వంటి సమస్యలు వస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు వంటి సమస్యలతో పాటు శారీరక బరువు పెరగడం లాంటి సమస్యలు వస్తుంటాయి.

**ప్ర: భువనగిరి లో జరిగిన సంఘటన ?**

భువనగిరి లో జరిగిన సంఘటనను తెలుసుకొని నేను ప్రత్యక్షంగా పరిశీలించాలని వచ్చానని తెలిపారు. విద్యార్థులు భయాందోళనకు గురికావడం, ప్రవర్తనలో మార్పులు కారణమని కుటుంబీకులు సంబంధిత అధికారుల వివరాలను బట్టి తెలుస్తుందన్నారు. అర్హత లేని డాక్టర్లు ఆపరేషన్ చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో మనస్తత్వంపై పూర్తి అవగాహన లేని వారు కౌన్సిలింగ్ చేస్తే అలాంటి ఫలితాలు వస్తాయి, అనడానికి ఈ సంఘటన స్పష్టంగా కనబడుతుంది. విద్యార్థులలో ఆటో డ్రైవర్ చర్యలు భయానికి ఆందోళనకు కారణమవడంతోపాటు లేక వారిపై వచ్చిన ఆరోపణలు గుర్తించిన వార్డన్ లేక పిఈటిలు కౌన్సిలింగ్ చేయడంతోనే వాళ్ళు మరింత ఆందోళన గురయ్యారని తెలిపారు. సుశిక్షితులైన, రెగ్యులర్గా ప్రాక్టీస్ ఉన్న మనస్తత్వ శాస్త్రవేత్తలు మాత్రమే కౌన్సిలింగ్ చేయాలని కోరారు. కరోనా సమయంలో ఆన్లైన్ క్లాస్ ల ద్వారా బోధన జరిగినప్పటికీ ఆ సమయంలోనే విద్యార్థులకు పాపా పుణ్యాలు ఎరుగక చెడు అంతా వారి చేతిలోకే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు చేడును తొందరగా గ్రహిస్తారని, దానిని ఆదిలోనే అరికట్టాలని కోరారు, అందుకు భయపడితే మరింత భయపడి పోతారని తెలిపారు. ప్రపంచంలో అన్ని దారులు మూసుకుపోయాయని భావించినప్పుడు విద్యార్థులు ఆ ఆత్మహత్యల వైపు ప్రయాణిస్తారని తెలిపారు. ఆత్మహత్యలు చేసుకునే వారిలో అత్యంత భయంకరమైన ధైర్యం కూడా ఉంటుందన్నారు. ప్రపంచంలోనే మన దేశం మొదటి స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తపరిచారు.

**ప్ర: ఆందోళన గురవుతున్న విద్యార్థులను ఎలా గుర్తించాలి. ఎలా వారికి మనోధైర్యం కల్పించాలి. ?**

విద్యార్థులతో సఖ్యత ఉండాలి,. విద్యార్థులలో ప్రవర్తన ఏకాంతంగా ఉండడం విచారంగా ఉండడం ఆత్రుత స్పందించడం గడ్జెట్స్ వాడడం పరధ్యానము ఆందోళన భయం లాంటి గుర్తించాలి. ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వారిలో ఉన్న భయాన్ని తొలగించడానికి కృషి చేయాలి. విద్యార్థులకు పర్సనల్, గ్రూప్, కామన్ కౌన్సిలింగ్ నిరంతరం జరగాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు, వార్డెన్లు విద్యార్థుల సమస్యలు పూర్తిగా వినాలి పాజిటివ్ కన్వర్షేషన్ ఉండేలా చూడాలి. డైరెక్షన్ మాత్రమే ఇవ్వాలని, మానవ సంబంధాలను పెంపొందించాలని కోరారు. మనం వారికి అండగా ఉన్న విషయాన్ని వారికి పదేపదే గుర్తు చేయాలి. వారికి మద్దతుగా నిలిచి వారి సమస్య పరిష్కారాని కోసం భయపెట్టకుండా వారికి నచ్చే మాటలు మాట్లాడాలి. తప్పనిసరిగా సుశిక్షులైన మనస్తత్వ నిపుణులు దగ్గరికి తీసుకువెళ్లి కౌన్సిలింగ్ ఇప్పించాలి. ప్రభుత్వము 10 పాఠశాలలకు ఒక మనస్తత్వశాస్త్రలు కౌన్సిలింగ్ ఇచ్చే నిపుణులు నియమించేటట్లు చేయాలి.

# పంటనష్ట పరిహారమివ్వాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి




గతేడాది ఏప్రిల్‌లో వచ్చిన వడగళ్ల వాన మూలంగా వరి పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన నష్టపోయిన పరిహారాన్ని వెంటనే ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతేడాది ఏప్రిలలో కురిసిన వడగళ్ల వాన మూలంగా మండలంలోని అనేక గ్రామాలలో 6000 ఎకరాలలో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. మూడువేల మంది పైగారైతులుపంట నష్టపోయారని దీనిపై పార్టీ, రైతుసంఘం అనేక పోరాటాలు నిర్వహించడం ద్వారా అప్పటి ప్రభుత్వం సుమారు రూ.7 కోట్లను మంజూరు చేసి 8 నెలలవుతున్నా నష్టపరిహారం అందక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై జిల్లా మంత్రిఉత్తంకుమార్‌రెడ్డి, కలెక్టర్ కలగజేసుకొని వెంటనే రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు శిగవెంకన్న, సంపతివెంకన్న, సిగ శీను,శ్రీకాంత్,రవికుమార్, చెన్నబోయిన వీరయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్




- కార్మికుల హక్కుల సాధన కోసం16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో.ఆదివారం సీఐటీయూ జిల్లా నాయకులు జిట్ట నగేష్ అధ్యక్షతన చిట్యాల, నార్కట్ పల్లి అసంఘటిత రంగాల కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జైంట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని బీజేపీ ప్రభుత్వ మెడలు వంచాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తయినప్పటికీ రైతాంగ కార్మికవర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదని చెప్పారు . బీజేపీఅధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదన్నారు. నిరుద్యోగం గత 50 ఏండ్ల గరిష్ట స్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలి లో భారత్ 111వ స్థానం లో ఉందని మానవ అభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉన్నదని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని , వ్యూహాత్మకంగా అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగినమ్ముకుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుందంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంట్లో వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం అని చెప్పారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని 600 రోజువారి వేతనం ఇవ్వాలన్న డిమాండ్ ను ఖాతరు చేయడం లేదని ప్రభుత్వం మెడలు వంచేందుకు ప్రతి ఒక్కరు గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొనాలన్నారు. 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో రైతులు వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, జిల్లా నాయకులు రాచకొండ శ్యాంసుందర్, నాయకులు ఎస్ కే .నన్నే సాహెబ్, సింగారపు లక్ష్మి, చింత సంగీత, మంద గోపాలు,, మారయ్య స్వామి జడల నరసింహ . తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కోటగోపి

నవతెలంగాణ-మద్దిరాల



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16 న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి పిలుపునిచ్చారు.ఆదివారం మండలం లోని గోరంట్ల గ్రామంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతూ బడా కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తుందన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పరం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీసభ్యులు కందాల శంకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల కమిటీ సభ్యులు సైదులు, బ్రహ్మచారి, ఉల్లోజు రామ్మూర్తి,గంధసిరి ఎల్లయ్య, బద్దంమల్లారెడ్డి,వెంపటి మల్లయ్య,వీరయ్య, చంద్రయ్య, హనుమంతు,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు కారణామైన వారిని కఠినంగా శిక్షించాలి

- కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి
- 10 లక్షల ఎక్స్‌షియా చెల్లించాలి
- బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ దూధిమెట్ల బాలరాజు యాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి పట్టణంలోని ఎస్సి హాస్టల్ లో చదువుకున్న ఇద్దరు విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం ఆ ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యకుగల కారణాలను తెలుసుకొని, కారకులైన వారిని వెంటనే శిక్షించాలని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థినిల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని , పది లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇద్దరి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అన్ని దళిత సంఘాలు బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు ధర్నా చేస్తుంటే కలెక్టర్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నేను ఖండిస్తూన్నాట్లు, వెంటనే కారకులైన వారిని శిక్షించాలి దీనిపైన విచారణ జరిపించాలని కోరారు.

## భర్తపై హత్యాయత్నం

నవతెలంగాణ-శాలిగౌరవం



భర్తపై భార్య హత్యాయత్నం చేసిన నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం తిర్మలరాయినిగూడెం గ్రామంలో జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం... గ్రామాని కి చెందిన టేకుల రవికి యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామానికి చెందిన స్వప్నతో 18 ఏండ్ల క్రితం వివాహం అయ్యింది. రవి సుతారి మేస్త్రిగా పనిచేస్తాడు. వీరికి సంతానం ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడా దిగా స్వప్న బాలిశెట్టిగూడెం గ్రా మానికి చెందిన గండమల్ల భరత్‌తో వివాహే తర సంబంధం పెట్టుకోవడంతో భర్తకు తెలిసింది. గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ పెట్టగా పెద్ద మనుషులు మందలించి పద్ధతి మార్చుకోవాలని చెప్పారు. కానీ భార్యలలో ఎలాంటి మార్పు రాకపోగా. స్వప్న వివాహేత సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని ఎలాగైనా భర్తను అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ వేసి అదును చూసి బుధవారం రాత్రి రవి ఇంట్లో నిద్రిస్తుండగా, కుమారులు మరొక గదిలో నిద్రిస్తుండగతన ప్రియుడు భర త్ కలిసి రవి మర్మాంగాలపై దాడి చేసింది. ముఖంపై దిండు పెట్టి హత్యాయత్నం చేయడంతో.రవి వారిని వదిలించుకు ని అరుస్తూ బయటకు పరిగెత్తుకుంటూ వచ్చాడు. చుటు పక్కల వారు రావడంతో స్వప్న, భరత్ ఇద్దరు పరారు అయ్యారు . గాయాలైన రవి వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకొని అతని ఫిర్యాదు ఇచ్చారని అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## కస్టమర్ల అభిమానం చురగొన్న కాకు ఇన్ఫ్రా డెవలపర్స్

- నమ్మకానికి మారుపేరు కాకు
- రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రాజెక్టులు పూర్తి
- సిఎండి కాకు శివకుమార్ యాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఎనిమిది సంవత్సరాలుగా 12 ప్రాజెక్టులను మెగా వెంచర్లను అభివృద్ధి చేసి పూర్తిచేసిన ఏకైక సంస్థ కాకు ఇన్ఫ్రా డెవలపర్స్ హెచ్ఎండిఏ, వై టి డి ఎ, డిటిసిపి, ఫార్మ్ ల్యాండ్ వెంచర్లను అన్ని రకాల అనుమతులతో, అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తూ కస్టమర్లకు అందుబాటు ధరలో వాటిలోని విక్రయిస్తున్న సంస్థ. హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆలేరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, కడ్తాల్, చెంగిచెర్ల లలో వెంచర్లను ఏర్పాటు చేసి, విజయవంతంగా పూర్తి చేశారు.

**30 ఎకరాలలో కాకు మహా తేజ మెగా వెంచర్**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుష్కరిణి అనుకోని 30 ఎకరాలలో హిల్ వ్యూ మెగా వెంచర్ ను కాకు ఇన్ ఫ్రా డెవలపర్స్ అన్ని రంగుల తో ఏర్పాటు చేసింది.యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నుంచి మల్లాపూర్ వెళ్లే రూటును 60 ఫీట్ల రోడ్డుతో ఏర్పాటు చేశారు. వెంచర్ ప్రధాన ద్వారంలో సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అర్చరీ ఏర్పాటు చేసి, ఆధ్యాత్మిక వాతావరణ కోసం శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ విగ్రహం పైన వాటర్ ఫాల్స్ ఉండటంతో వెంచర్కు విగ్రహం హైలెట్ గా నిలిచింది. వెంచర్ లో విశాలమైన పార్కులు, సంస్కృతి ఉట్టిపడేలా గుడారాల నిర్మాణం చేపట్టింది. వెంచర్లో సుమారు 40 ఫీట్ల రోడ్లు, 30 ఫీట్లు, 60 ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేశారు.పిల్లలు ఆడుకోవడానికి చిల్డ్రెన్ పార్క్, మంచినీటి సౌకర్యం కల్పించారు.

**వెంచర్ హైలెట్స్ ....**

మెయిన్ గేట్ విత్ బ్యూటిఫుల్ ఆర్చ్ నిర్మాణం,వైటి డిఏ అప్రూవ్డ్ లేఅవుట్ విత్ గేటెడ్ కమ్యూనిటీ. 6 ఫీట్ల రోడ్డులో సెంట్రల్ లైటింగ్ విత్ ల్యాండ్ స్కేటింగ్, ఎలక్ట్రిసిటీ విత్ స్ట్రీట్ లైట్స్, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ విత్ వాటర్ కనెక్టివిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీతోపాటు ప్లాంటేషన్ ఏర్పాటు. చిల్డ్రన్ పార్క్, వెల్ డెవలప్డ్ పార్క్ అవెన్యూ ప్లాంటేషన్, అండర్ కన్‌స్ట్రక్షన్ డూప్లెక్స్ విల్లాస్, బ్యాంకు లోన్ సౌకర్యం, రెడీ టు కన్‌స్ట్రక్షన్ అపార్ట్మెంట్స్ షఉట్ రూమ్స్, డూప్లెక్స్ విల్లాస్, బ్యూటిఫుల్ కాటేజెస్ విత్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.

**కస్టమర్ల అభివృద్దే ధ్యేయంగా వెంచర్ ఏర్పాటు**

**సిఎండి కాకు శివకుమార్ యాదవ్**



కస్టమర్ల ఆధ్వర్యంలో యాదాద్రి దేవస్థానానికి అతి సమీపంలో 30 ఎకరాలలో మెగా వెంచర్ ఏర్పాటు చేశాం. గత 8 సంవత్స రాలుగా కస్టమర్లు ప్రతి వెంచర్ లోను ప్లాట్లను కొనుగోలు చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. ఈరోజు పెట్టుబడి రేపటికి పిల్లల భవిష్యత్తు ఉపయోగపడుతుంది.

**కస్టమర్ల సహకారంతో 12 ప్రాజెక్టులు పూర్తి**

**జెఎండి గిలక వెంకటేశ్వర్లు**



రియల్ ఎస్టేట్ రంగంలో 30 సంవత్సరాల అనుభవం తో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వెంచర్లు ఏర్పాటు చేశాం. ముఖ్యంగా శ్రీశైలం హైవే, వరంగల్ హైవే, ఓఆర్ ఆర్ పక్కన వెంచర్లు నెలకొల్పాం. కస్టమర్ల సహకారంతో 12 మెగా ప్రాజెక్టులను పూర్తి చేశాం. ఇప్పటివరకు తమ వెన్నంటి ఉన్న మార్కెటింగ్ మిత్రులకు కస్టమర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-పాలకవీడు

మండల పరిధిలోని గిరిజన గ్రామాల రైతుల చిరకాల వాంఛ, లిఫ్ట్ నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభయహస్తం అందించారు.2040 ఎకరాల టేలాండ్ భూములకు సాగునీరందించేందుకు లిఫ్ట్ నిర్మాణానికి రూ.33.83 కోట్లు మంజూరు చేయడంతో ఆదివారం బెట్టెతండాలో జెడ్పీటీసీ మాలోతు బుజ్జిమోతీలాల్‌నాయక్ ఆధ్వర్యంలో గిరిజన రైతులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజల సంక్షేమం కొరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఇటీవల శాసనసభ కు జరిగిన ఎన్నికలలో మంత్రి ఉత్తమ్ దృష్టికి సమస్య తీవ్రతను తీసుకువెళ్లగా తక్షణమే హామీ ఇచ్చారన్నారు.ఈ మేరకు లిఫ్ట్ నిర్మాణానికి ఇటీవల ఉన్నతాధికారులచే ప్రతిపాదనలు తయారు చేయించి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నీమానాయక్, మండల నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్,బాండావత్ శివాజీనాయక్, బాండావత్ శ్రీనునాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు బాండావత్ నగేష్, నాయకులు మాలోతు హతీరామ్, మాలోతు అరుణ, ధీరావత్ రవినాయక్, వడ్యా బాలాజీ,నాగ్య, శ్రీను, రమణ, వినోద్, కిషన్, సందీప్, నాగేశ్వర్‌రావు, మంగ్య, శివ, మధు, శంకర్,హరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నల్గొండటౌన్ :కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్టీసీ సంస్థ రక్షణ ,కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ కోరారు. ఆదివారం నల్లగొండ బస్టాండ్‌లో టిఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ముద్రించిన బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల ఆర్టీసీ అభివృద్ధి- ప్రజల సౌకర్యాలు- కార్మికుల సంక్షేమం అనే అంశంపై వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలతో సదస్సు నిర్వహించారు. ఆర్టీసీని లాభనష్టాల కోణంలో కాకుండా ప్రజా రవాణా సంస్థగా పరిగణించి నిధులు కేటాయించాలని, మహాలక్ష్మి పథకం వలన ఆర్ ఆర్టీసీ కోల్పోతున్న ఆదాయాన్ని ప్రభుత్వం తిరిగి చెల్లించాలని, ఎందుకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయింపు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ ప్రచార కార్యదర్శి కే శ్యాంసుందర్ ,నరసింహయ్య, రాములు, శివలీల, నాగరాజు, కె ఎస్ రెడ్డి, ఎగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో వ్యక్తత్వ వికాసంపై సెమినార్

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 'జీవన నైపుణ్యాలు- వ్యక్తత్వ వికాసం"అనే అంశం పై సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యక్తిత వికాస నిపుణులు జిల్లా రీసోర్స్‌పర్సన్ చారుగుండ్ల రాజశేఖర్ మాట్లాడుతూ విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరవచ్చున్నారు. బీఆర్ అంబేద్కర్ చెప్పినట్లు విద్యయే ఆయుధమని బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్ర ణాళిక తో చక్కని సాధన చేస్తే ఆశించి సఫలితాలు సాధించవచ్చున్నారు. భయం వీడితే విజయం మీ వెంటే వుంటుందన్నారు.అనంతరం అభిరుచి పరీక్ష నిర్వహించి విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సరిత,విజయీభవ ట్రస్ట్ చైర్మెన్ చారుగుండ్ల ప్రవీణపాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

●ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్



**నవతెలంగాణ-మర్రిగూడ**

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నేపద్యంలో 2020 కి ముందు డిగ్రీ పాసై మునుగోడు నియోజక వర్గంలోని అర్హులైన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటరు నమోదుకు ఈ నెల 6 చివరి తేదీ కావడంతో పార్టీలకతీతంగా పట్టభద్రులకు ఓటు నమోదు పై అవగాహన కల్పించి నమోదు చేసుకునేందుకు కృషి చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నాగు ప్రభాకర్ కుమారుడు నాగు నవీన్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, 10వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగు అంజయ్య చేతుల మీదిగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ గార్ధస్ సురేష్, సీనియర్ నాయకులు పెద్దగోని వెంకటేష్, కొలుకలపల్లి అంజయ్య, గార్ధసు రాఘవులు, బంగారుగాళ్ల దానయ్య, పబ్బు మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలి

**నవతెలంగాణ-బొమ్మలరామరం**

రజక వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని రజక సంఘం నాయకులు తునికి మహేష్ రజక అన్నారు.మండల కేంద్రంలోని ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రజక వృత్తిదారులకి పింఛన్లు ఇవ్వాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జూపల్లి లింగం, బాలకృష్ణ, భరత్, భూపాల్, వడ్లకొండ అనిల్, సత్యనారాయణ,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పునర్వైభవం తీసుకురావాలి

**నవతెలంగాణ-భువనగిరి**

పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేసి పునర్ వైభవం తీసుకురావాలని పూర్వ విద్యార్థులు నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం స్థానిక కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు హాజరై తమ తమ అభిప్రాయాలను సూచనలను చేశారు. భవిష్యత్తు కార్యాచరణ ఏర్పాటు చేసుకొనుటకు ఒక అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు.అడహక్ కమిటీ కన్వీనర్ జిట్టా బాలకృష్ణ రెడ్డి. కో కన్వీనర్లుగా అతికం లక్ష్మీ నారాయణ, కొలుపుల వివేకానంద, గోమారి సుధాకర్ రెడ్డి, సభ్యులుగా పూస శ్రీనివాస్, శేక్.హమీద్ పాశ, సాధు విజయ్ కుమార్, జిట్టా భాస్కర్ రెడ్డి,మిర్యాల శ్రీనివాస్,మాటూరి బాలేశ్వర్, పెంట నర్సింహ, మద్ది వెంకట నర్సింహారెడ్డి ఏశాల అశోక్. ప్రత్యేక ఆహ్వానితులుగాకళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డిని నియమించారు.

## అన్నదానం

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో వలిగొండ రోడ్డులో నూతన శివాలయంలో దీక్ష చేపట్టిన శివ స్వాములకు ఆదివారం అన్న సంతర్పణ చేసిన కారింగీ రాములు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ స్వాములకు అన్నదానం చేయుటము తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు.శివ స్వాములకు అన్నదానం చేయుటము మా కుటుంబానికి చాలా సంస్కృతి కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు బండి స్వామి,దోటి రమేష్,వెంకటరమణ,వీరమల్ల దాసు, రాములు గౌడ్,బొంగు శీను,స్వామి,దొనకొండ రాజు, జింక వెంకటేశం,శ్రీమన్నారాయణ, సాయి, సదానందం, నరసింహ,దోర్నాల గజేందర్,విగ్నేష్,మధు అర్చకులు సంతోష్ కుమార్ సేవకురాలు లక్ష్మమ్మ మాత శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం టీఎన్జీవో భవనంలో సిఐటియు సమావేశం నిర్వహించారు. ఈ నెల ఏడవ తేదీన ఆలేరు పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జరిగే సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ,మధ్యాహ్నం భోజనం పర్మినెంట్ చేస్తూ పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, అదేవిధంగా ఈనెల ఏడవ తేదీన ఆలేరులో టీఎన్జీవో భవనంలో జరుగు జనరల్ బాడీ సమావేశానికి అన్ని రంగాల కార్మికులు వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రాన్ని కొల్లూరు గ్రామపంచాయతీ కార్మికులకు అందజేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుందని అన్నారు పేదలు కార్మికులు రైతులు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సంగీ రాజు, గ్రామపంచాయతీ కార్మికులు సుగుణమ్మ, కలమ్మ ,నరసమ్మ , నరసయ్య, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశ్‌కు కాన్షిరాం ప్రశంసా పత్రం అందజేత

**నవతెలంగాణ-రాజపేట**

జిల్లాలో బహుజన సమాజ్ వాద్ పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకుగాను రాజాపేట మండలానికి చెందిన బిఎస్పీ నాయకులు కొమ్ము ప్రకాశ్‌ను ఆదివారం జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏడు రాష్ట్రాల కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్ చేతులమీదుగా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డా ప్రవీణ్ కుమార్ సమక్షంలో జిల్లా ఉత్తమ వర్కర్ అవార్డ్ మాన్యవార్ కాన్షిరాం ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## 8 నుండి 11 వరకు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**నవతెలంగాణ-నల్గొండటౌన్**

నల్గొండ పట్టణం పాత బస్తి హనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఫిబ్రవరి 8 నుండి 11 వరకు జరగనున్నాయని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బైరగోని రాజయ్య గౌడ్ తెలిపారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్ నగర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ పట్టణం పాతబస్తీ హనుమాన్ నగర్‌లో 48 ఏళ్ల క్రితం పొట్టిగుట్టగా ఉన్న ప్రాంతంలో హనుమాన్ దేవాలయం నిర్మించాలని అప్పట్లో ఎంతోమంది సంకల్పించారని, అందుకోసం వారు ఎంతో కృషి చేశారని తెలిపారు. మూడు ఎకరాల తొమ్మిది గుంటల విస్తీర్ణంలో 12 వేల చదరపు అడుగులతో ఆలయ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. గర్భగుడిలో 18 అడుగుల ఏకశిలా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహంతో దేవాలయ నిర్మాణం సాగుతోందని, ఇది తెలంగాణలోనే మొట్టమొదటి దని, దక్షిణ భారత దేశంలో చూస్తే రెండవదని తెలిపారు. ఆలయ నిర్మాణం మొత్తం స్తపతులు ముత్తు కుమార్, చందులాల్ ఆధ్వర్యంలో జరుగుతుందని వెల్లడించారు.నల్గొండ పట్టణం పానగల్ రోడ్డు నుండి ఒక ఊరేగింపు, గొల్లగూడ ప్రాంతం నుండి ఒక ఊరేగింపు, దేవరకొండ రోడ్డు ప్రాంతం నుండి మరో ఊరేగింపు పెద్ద గడియారం చౌరస్తాకు చేరుకుంటాయని ,అక్కడి నుండి హనుమాన్ విగ్రహంతో కలిసి శోభాయాత్ర పాతబస్తీ వరకు వైభవోపేతంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కారి, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లతోపాటు జిల్లా కలెక్టర్ ఎస్పీ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాశ్వత అధ్యక్షులు వేయన పల్లి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, కార్యదర్శి బండారు, గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, కంది సూర్యనారాయణ గౌరవ సలహాదారులు, దాసోజు యాదగిరి, రేవల్లి కాశమ్మ, రావిరాల వెంకట్, నాగం వర్శిత్ రెడ్డి, నున్నరి రామిరెడ్డి, బొడ్డుపల్లి సతీష్, సిరుగుల్లా యాదగిరి, భాషాపాక హరికృష్ణ మరియు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

2003లో స్థాపించబడిన దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవలందించడం అభినందనీయమని జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్దన్ అన్నారు.క్రీ.శే దశరథ హరికృష్ణ స్థాపించిన ఈ సంస్థ ద్వారా దాశరథ హరికృష్ణ స్మారక వార్షిక పోటీలను నిర్వహించి ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు, మెడల్స్, షీల్డ్‌లను అందజేశారు. దశరథ మెమోరియల్ ఫౌండేషన్‌ను హరికృష్ణ స్థాపించగా ఈ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఈ సంస్థ ఆధ్వర్యంలో హరికృష్ణ స్మారక వార్షిక పోటీలు నిర్వహించడమే కాకుండా రూ 10వెలు స్కాలర్‌షిప్ అవార్డు అందజేయడం, ఆహార వితరణ, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామని వివరించారు.సేవ చేసే వారిని ప్రతిఒక్కరూ అభినందించాలని, భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికోసం పాటుపడేందుకు ప్రతి ఒక్కరూ.సంస్థకు సహకరించాలని కోరారు. అంతకుముందుహరికృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ కే.సురేష్ కుమార్, పట్టణ ఇన్‌చార్జి లింగాల శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్,పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు కోటయ్య, తాళ్లపాకసాలయ్య, అభిమల్ల రాకేష్ పాల్గొన్నారు.

## 12న మున్సిపల్ చైర్మెన్, వైస్‌చైర్మెన్ ఎన్నిక

**నవతెలంగాణ-నేరేడుచర్ల**

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్, వైస్‌చైర్మెన్ ఎన్నికను ఈనెల 12న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. నేరేడుచర్ల మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లగాను 13వవార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి కౌన్సిలర్ పదవికి, వైస్‌చైర్మెన్ పదవికి రాజీనామా చేశారు. మిగిలిన 14 మంది కౌన్సిలర్లలో 13 మంది కౌన్సిలర్లు డిసెంబర్ నెలలో మున్సిపల్ చైర్మెన్ చందమళ్ల జయబాబుపై అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు దరఖాస్తు చేశారు. ఈనెల 11న అవిశ్వాస సమావేశాన్ని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించాలని ఉత్తర్వులు జీరీ చేయగా జయబాబు కోర్టును ఆశ్రయించడంతో సమావేశాన్ని నిర్వహించలేకపోయారు. తిరిగి కౌన్సిలర్లు మరోకసారి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా జనవరి 23న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయడంతో 13 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేయడంతో జయబాబు చైర్మెన్ పదవిని కోల్పోయారు. దీంతో మున్సిపల్ చైర్మెన్,వైస్‌చైర్మెన్ పదవులకు ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఈనేపథ్యంలో ఈనెల 12న స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చైర్మెన్, వైస్‌చైర్మెన్ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 11వ వార్డుకు చెందిన బచ్చలకూరి ప్రకాష్ మున్సిపల్ చైర్మెన్‌గా, 5వ వార్డుకు చెందిన అలక సరిత వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నుకోనున్నట్లు సమాచారం.అదే ఎన్నిక ప్రశాంతంగా ముగిస్తే రెండు పదవులను కాంగ్రెస్ కైవసం చేసుకోనుంది.

## వడ్డెర జాతి ఐక్యత కోసం పాటుపడాలి

**నవతెలంగాణ-తుంగతుర్తి**

వడ్డెర జాతిని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని,తమ జాతిని గుర్తించి,ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని సిరిఫంక్షన్‌హాల్‌లో వడ్డెర సంఘం కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఈ మేరకు వడ్డెరలకు ఆసరా పెన్షన్ కోసం వయోపరిమితి తగ్గించాలని, ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అందమైన రోడ్లు కనిపిస్తున్నాయి కానీ, అందుకు శ్రమ పడ్డ వడ్డెర జాతి మాత్రం ఏ పార్టీకి కనిపించడం లేదన్నారు.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ జాతిని గుర్తించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వడ్డెర జాతి కొండల్ని సైతం పిండి చేయడమే కాదు,విద్య విజ్ఞానమును సంపాదించి,ఉన్నత పదవులు అలంకరించాలని సమ్మేళనకు విచ్చేసిన వడ్డెర కులస్తులకు పిలుపునిచ్చారు.అనంతరం మండల నూతన అధ్యక్షులుగా కొంతం మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మధు మాట్లాడుతూ అందరూ ఐక్యంగా కలిసి వడ్డెర కులస్తుల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ,నియోజకవర్గ అధ్యక్షులు వరికుప్పల రాములు, ఉపాధ్యక్షులు ఓర్సు వెంకన్న,సోషల్ మీడియా అధ్యక్షులు అశోక్, వికలాంగుల అధ్యక్షులు వెంకన్న, ఎల్లయ్య ,ఓర్సు చంద్రయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988 -89 పూర్వ విద్యార్థుల సమావేశం చిట్యాల పట్టణ సమీపంలోని రంగస్థలం హోటల్లో ఆదివారం జరిగినది. తమతో చదువుకున్న వారి కష్టసుఖాలను పంచుకున్నారు. తమతో కలిసి చదువుకున్న వాళ్ళలో ఎవరికైనా ఆపద వచ్చినచో అందరం కలిసి ఆదుకుందామని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరుమర్తి యాదయ్య, పల్లె వెంకన్న గౌడ్ ,గంజి వెంకటేశం ,దశరథ రెడ్డి ,మధు, రమాకాంతు, నరేందర్ రెడ్డి, దాడి అరుణ ,వరలక్ష్మి ,జడల మల్లేశం, ఎల్ల మల్లేశం ,ఏళ్ల వెంకన్న, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

**గుండాల-**మండలంలోని హైమావతి ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 సంవత్సర 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని,ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.మొదటగా ఇటీవల కాలంలో మరణించిన అయిదుగురు ఉపాధ్యాయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు మెమెంటో లతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నె అంజయ్య,రాంరెడ్డి,మోత్కూరి బ్రహ్మాచారి,జైపాల్ రెడ్డి,శ్రీపతి నరేందర్,వెంపటి రమేష్,దేవనబోయిన అయిలయ్య విద్యార్థులు కొర్న నరేష్,జవాజి మహేందర్,గోపాల్దాసు స్వామి,నరేష్,లింగస్వామి ,నవీన్, కుమార్,అనిల్, వినయ్,పద్మనవనీత, స్వప్న, ప్రియాంక,శారద,ఉమ, సుమలత,ఝాన్సీ పాల్గొన్నారు.

## పాశం భాస్కర్‌కు శాలివాహనుల సన్మానం

**నవతెలంగాణ-భువనగిరి**

బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌ను ఆదివారం స్థానంకగా భువనగిరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడూరు అంజయ్య కార్యదర్శిలు తాడూరి బాల శంకర్ మడికొండ కృష్ణ కోశాధికారి తాడూరి కుమార్ మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి సంఘం నాయకులు ఓరుగంటి గోపాల్ చినగారి కృష్ణ తాడూరు బాల మల్లేష్ కొలిచెలిమి మల్లేష్ దొమ్మాటి కుమార్ తాడు ఆంజనేయులు మరికొండ జహంగీర్ తాడూరు సాయి పాల్గొన్నారు.